# 7వ అధ్యాయం

# బైబిలు ప్రకారమైన వివరణము

పౌలు తిమోతికి ఈ విధముగా వ్రాసెను:

> **నిన్ను** గూర్చియు నీ ***బోధను*** గూర్చియు జాగ్రత్త కలిగియుండుము, వీటిలో నిలకడగా ఉండుము; నీవీలాగుచేసి నిన్నును నీ బోధ వినువారిని రక్షించుకొందువు (1తిమోతి 4:16).

ప్రతి బోధకుడను ఈ విషయమును తన హృదయమున నాటుకొనవలెను మరిముఖ్యంగా తన ప్రవర్తనను పరిశీలించుకొనుచు దైవభక్తిగలవాడై ఇతరులకు మార్గదర్శకంగా ఉండునట్లు జాగ్రత్త తీసుకొనవలెను.

రెండవది, పౌలు పైన తెలపబడిన వాక్యభాగంలో వ్రాసినట్లుగా తను ***బోధను*** గురించి కూడా అతడు శ్రద్ధ వహించవలెను, ఎందుకంటే అతని రక్షణ మరియు అతని బోధ వినేవారి రక్షణ రెండును అతను ఏమి బోధిస్తున్నాడో దానిపై ఆధారపడి ఉన్నది కనుక.[33] ఒకవేళ బోధకుడు తప్పుడు ఉపదేశమును బోధించినయెడల లేదా ప్రజలకు సత్యమును చెప్పుటను అశ్రద్ధ చేసినయెడల దాని పర్యవసానము అతనికి మరియు ఇతరులకు చాలా బాధాకరముగా ఉంటుంది.

శిష్యులను చేసే బోధకుడు, తప్పుడు సిద్ధాంతమును బోధించుట క్షమారహితమయినది, ఎందుకంటే దేవుడు అతనిని సత్యములోనికి నడిపించుటకు తన పరిశుద్ధాత్మను మరియు వాక్యమును అనుగ్రహించి యున్నాడు. ఇలాగున కాక కొంతమంది తప్పుడు ఉద్దేశ్యములు కలిగిన బోధకులు, ఇతరులు బోధించిన వాటిలో జనాధరణ పొందిన వాక్యములను వల్లించుచుందురు. సత్యమైన వాక్యమును స్వయంగా పరిశీలించి, పఠనము చేయకపోవటంచేత వారి బోధనలో మరియు సిద్ధాంతములో తప్పులుదొర్లే అవకాశముంది. ఈ సమస్యకు ప్రత్యామ్నాయం ఒక్కటే బోధకుడు నిష్కల్మషమైన హృదయం కలిగినవాడై 1. దేవుని మెప్పించుట అతని ఉద్దేశ్యమై ఉండవలెను మరియు 2. తన బోధన ద్వార ప్రజలు యేసు ముందు నిలబడే యోగ్యతను పొందులాగున వారిని తయారు చేయగలవాడై యుండవలెను. అలాగున కాక ధనము, అధికారం, జనాకర్షణ పొందుటకు ప్రయత్నం చేయరాదు. మరియు అతను దేవుని వాక్యమును ఎంతో శ్రద్ధాశక్తులతో ధ్యానం చేసినచో అతను వాక్యమును గురించి పూర్తి అవగాహన కలిగివుంటాడు. పౌలు తిమోతికి ఈ విధంగా కూడా వ్రాశాడు:

> దేవునియెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి

---

[33] శిష్యులు లేని నిత్య రక్షణను గూర్చి పౌలు నమ్మటం లేదు, ఒకవేళ నమ్మినట్లయితే అతను తిమోతితో అతని రక్షణను కాపాడుకొనుటకు ఏదైన ఒకటి చేయుమని చెప్పివుండేవాడు కాడు.

కనుపరచు కొనుటకు జాగ్రత్తపడుము (2తిమోతి 2:15).

ప్రతిరోజు దేవుని వాక్యాన్ని చదివి, పఠనంచేసి మరియు ధ్యానం చేసే క్రమశిక్షణ దేవుని సేవకుడు పాటిస్తూ ఉండాలి. అతడు శ్రద్ధతో దేవుని వాక్యము చదివినప్పుడు, దానిని బాగుగ అర్థం చేసుకొనడానికి పరిశుద్ధాత్మ సహాయము చేస్తాడు. తద్వారా "వాక్య సత్యాన్ని సరిగ్గా బోధించగలుగుతాడు". ఈ రోజుల్లో సంఘాలలో ఉన్న పెద్ద సమస్య దేవుని సేవకులు దేవుని వాక్యాన్ని పెడర్థాన్ని తీసి తాము బోధించే వారిని తప్పుదారులు పట్టించుతున్నారు. ఇది చాలా తీవ్రమైనదని యాకోబు హెచ్చరించాడు.

"నా సహోదరులారా, బోధకులమైన మనము మరి కఠినమైన తీర్పు పొందుదుమని తెలిసికొని మీలో అనేకులు బోధకులు కాకుండుడి." (యాకోబు 3:1)

ఈ కారణాన్నిబట్టి శిష్యులు తయారు చేయు కాపరి వాక్యాన్ని ఎలా బోధించాలో ఎరిగియుందురు. మన మాటలయొక్క భావం వ్యక్తీకరించబడినట్లే దేవుని మాటల యొక్క భావం వ్యక్తీకరించబడుతుంది. ఎవరైన గ్రంథకర్త లేదా వక్త చెప్పిన విషయాన్ని మనం స్పష్టంగా సరిగ్గ అర్థం చేసుకోవాలంటే, ఆ మాటల తాత్పర్యం యొక్క సాధారణ నియమాలను కొన్నిటిని మనం ఉపయోగించాలి. సరియైన విధంగా బైబిలు గ్రంథ వ్యాఖ్యానానికి ప్రాముఖ్యమైన నిబంధనలు లేదా నియమాలను ఈ అధ్యాయములో గమనిద్దాం.

1. వివేకముతో చదవటం.
2. సందర్భానుసారంగా చదవటం మరియు
3. నిజాయితీగా చదవటం.

**మొదటి నియమం: వివేచనతో చదవాలి. లేఖనములలో సూచనగా వివరించబడినది తప్ప నీవు చదివిన దానిని అక్షరార్థంగా వ్యాఖ్యానించాలి.**

అన్నిరకాల రచనలు లాగా లేఖనాలు కూడా రూపక భాషలో, ఉపమాన, పోలిక మరియు మనుష్య పోలిక భాషలతో ఉంటుంది. అది ఈ విధంగా ఉంటాయి.

ఒక పోలిక రెండు వేరు వేరు వస్తువుల మధ్య పోలి ఉన్న విషయాలను పోల్చిచూడటం. లేఖనాలలో ఈ విధమైన పోలికలు అనేకము ఉన్నాయి. ప్రభురాత్రి భోజన సమయంలో క్రీస్తు మాటలలో అలాంటి ఒక పోలిక మనం గుర్తించవచ్చు.

"వారు భోజనం చేయుచుండగా యేసు ఒక రొట్టె పట్టుకొని, దాని నాశీర్వదించి, విరిచి తన శిష్యులకిచ్చి-మీరు తీసుకొని తినుడి; ఇది నా శరీరమని చెప్పెను. మరియు ఆయన గిన్నె, పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి వారికిచ్చి-దీనిలోనిది మీరందరు త్రాగుడి. ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము." (మత్తయి 26:26-28)

యేసు ఇచ్చిన ఆ రొట్టె అక్షరార్థంగా ఆయన శరీరమని, ఆ ద్రాక్షారసం ఆయన రక్తమని అర్థమయ్యేనదా? సహజంగా అలా 'కాదు' అని అర్థమవుతుంది. కేవలం రొట్టె

ద్రాక్షారసములను ఆయన ఇచ్చాడని లేఖనాలు స్పష్టం చేస్తున్నాయి. వాటిలో ఏ మాత్రం మార్పు లేదు.అంతేకాని అవి నిజమైన శరీరం కాదు లేదా రక్తము కాదు. ప్రభురాత్రి భోజనంలో పాల్గొన్న పేతురు కాని, యోహానుగాని వారి పత్రికలలో అలాంటి దానిగురించి వ్రాయలేదు. ఆ విధమైన నరమాంస భక్షకులుగా వుండుటకు శిష్యులకు అంత సులువుగా ఉండేదికాదు. కొంతమంది "యేసుప్రభువు ఆరొట్టె, ద్రాక్షారసం ఆయన శరీర రక్తాలని చెప్పాడు కాబట్టి దానిని నేను నమ్ముతానని" వాదిస్తారు.

యేసు తాను ద్వారమైయున్నానని కూడా ఓసారి చెప్పాడు(యోహాను 10:9). ఆయన నిజంగా ద్వారమైనట్లేనా? మరోసారి యేసు తాను ద్రాక్షావల్లినని మనము తీగెలమని (యోహాను 15:5)లో చెప్పాడు, యేసు నిజంగా ద్రాక్షావల్లైనట్లేనా? మనం ఆ ద్రాక్షాతీగలమైనట్లేనా? యేసు మరోసారి ఆయన లోకానికి వెలుగని మరియు పరలోకంనుండి వచ్చిన మన్నాయని (యోహాను 9:5, 6:41)లో చెప్పాడు. అయితే యేసు నిజంగా సూర్య వెలుగు మరియు రొట్టెముక్క అని అర్థమా?

స్పష్టంగా ఈ భావాలనీ రూపక పదాలును "పోలికలు" అని పిలుస్తారు. ఈ విధంగా రెండు వేర్వేరు విషయాల మధ్య ఉన్న పోలికలను తెలియజెప్పేదాన్ని 'పోలికలు' అని పిలుస్తారు. మరోవిధంగా యేసు తానే ద్వారాన్ని, ద్రాక్షావల్లినని చెప్పినట్లుగా, ప్రభురాత్రి భోజన సమయంలో యేసు చెప్పినది కూడ "ఒక పోలికయైయున్నది". ద్రాక్షారసం ఆయన రక్తంలాగా ఆ రొట్టె ఆయన శరీరంతో పోలియున్నది.

## క్రీస్తు యొక్క ఉపమానం

క్రీస్తు ఉపమానాలన్నీ ఉపమాలంకారములు, ఇవి 'పోలిక'ల లాంటివేకాని ఇందులో "వలే" "కాబట్టి" అనే పదాలు ఎక్కువగా వాడబడుతాయి. రెండు వేర్వేరు విషయాల మధ్య ఉన్న పోలికనుబట్టి ఆత్మీయపాఠాలను బోధిస్తాయి. ఈ ఉపమానాలలో ఉన్న ప్రతి చిన్న విషయాన్ని వివరాలను వ్యాఖ్యానిస్తూ పోతే పెద పొరపాట్లు చేసే అవకాశం ఉంటుంది. ఈ పోలికలు మరియు ఉపమానాలంకారాలు, పోలికలన్నీ పోయి తేడాలు కనిపించేస్థాయివరకు చివరికి చేరుకుంటాయి. ఉదాహరణకు నేను నా భార్యతో "నీ కళ్ళు సరస్సుల్లా ఉన్నాయని చెప్తే" దానివల్ల ఆమె కళ్ళు నీలిరంగులో, లోతుగా, ఆహ్వానించినట్లుగా ఉంటాయని అర్థం కాదు. అందులో చేపలు ఈదుతున్నాయని పక్షులు వచ్చి వాలుతున్నాయని, చలికాలంలో అవి గడ్డకట్టుకుంటాయని అర్థంకాదు.

యేసు చెప్పిన మూడు ఉపమానాలను పరిశీలిద్దాం. ఇందులో అనేక ఉపమానాలంకారాలు ఉన్నాయి. మొదటి ఉపమానం వలను గురించయైయున్నది.

"మరియు పరలోక రాజ్యము, సముద్రములో వేయబడి నానావిధములైన చేపలను పట్టిన వలను పోలియున్నది. అది నిండినప్పుడు దానిని దరికి లాగి, కూర్చుండి, మంచి వాటిని గంపలలో చేర్చి చెడ్డవాటిని బయట పారవేయుదురు. అలాగే యుగసమాప్తియందు జరుగును. దేవదూతలు వచ్చి నీతిమంతులలోనుండి, దుష్టులను వేరుపరచి, వీరిని

అగ్నిగుండములో పడవేయుదురు. అక్కడ ఏడ్పును పండ్లుకొరుకుటయును ఉండును.'' (మత్తయి 13:47-50).

పరలోక రాజ్యము మరియు వల నిజముగా ఒకటేనా? ఏమాత్రం కానేకావు. కాని వాటి మధ్య కొన్ని పోలికలు ఉన్నవి. వలనుండి తీశాక ఈ చేపలు బాగుగా పరిశీలించబడి రెండు విభాగాలుగా ఎలా విడగొట్టబడినవో సరిగ్గా అదేవిధంగా దేవుని రాజ్యంలో జరుగుతుంది. ప్రస్తుతం కలసి జీవించుచున్న నీతిమంతులు మరియు అనీతిమంతులు ఓరోజున వేరుచేయబడుతారు. ఇంతటితో ఈ పోలికలు సమాప్తమవుతాయి. ఈదుచున్న చేపలు నడిచే మనుష్యులని, జాలరులు చేపలు వేరుచేయుటను దేవదూతలు నీతిమంతులనుండి అనీతిమంతులను వేరుచేయుట అని, వండిన తరువాత దాని రుచిని బట్టి అవి ఎంతమంచి చేప అనేది నిర్ణయించబడినట్లు మనుష్యులు దేవునికి చూపించిన విధేయత అవిధేయతను బట్టి తీర్పు తీర్చబడుదురని మంచి చేపలను పాత్రలోవేసి చెడ్డచేపలను పారవేసినట్లు నీతిమంతులు పరలోకరాజ్యానికి వారసులై మరియు అవినీతిమంతులు నరకంలోకి త్రోసివేయబడుదురు.

ఈ ఉపమానము, పోలికలు, మరియు ఉపమాలంకారములకు ఏవిధంగా సరి అయిన పోలిక లేదో దానికి ఉదాహరణగా ఉన్నది. ఎందుకంటే పోల్చబడిన విషయాలు ఒకదానికి ఒకటి భిన్నమైనవి. ఈ తేడాలు పోలికలన్న ఊహతో మనం అందులో చెప్పబడిన విషయం మించి ఎక్కువ పోకూడదు. ఉదాహరణకు మంచి చేపలను వండుకోవటంచేత అవి అంతం అయిపోతాయి, చెడ్డచేపలను మరలా నీటిలో పడవేస్తే ఈదుకోవటానికి మరో అవకాశం వస్తుంది. యేసు ఉద్దేశ్యం ఇది కాదు, అలా అయితే అది తన ఉద్దేశ్యానికి వ్యతిరేకంగా పనిచేసేది.

ఈ ప్రత్యేకమైన ఉపమానం (ఎవరు ఏమిచెప్పినప్పటికీ) ''సువార్త వల'' అనెడి వ్యూహాత్మకమైన విధానాన్ని బోధించదు. అనగా ఈ పద్ధతి ద్వార ఎవరికి ఇష్టంవున్న లేకపోయిన మంచివారిని మరియు చెడ్డవారిని సంఘంలోనికి లాగటానికి చేసే ప్రయత్నం! సముద్రపు ఒడ్డు సాక్ష్యం ఇచ్చుటకు అనువైన ప్రదేశం అని ఈ ఉపమానం బోధించదు. శ్రమలు ముగిసిన తరువాత సంఘం ఎత్తబడుతుందన్న దృక్పదాన్ని ఈ ఉపమానం రుజువు చేయదు. ఈ వలలో పడిన చేపలు తమ ఎన్నికకు అవి ఏమాత్రం బాధ్యులు కాని విధంగా మన రక్షణ అనునది కేవలం దేవుని చిత్తం అని బోధించదు. యేసుప్రభువు చెప్పిన ఉపమానంలో అనవసరమైన అర్థాలను మనం చేర్చకూడదు.

## సిద్ధపాటు కలిగివుండుట

అందరికి పరిచయం అయిన ఉపమానం 'పదిమంది కన్యకలను' గూర్చిన ఉపమానం ఇప్పుడు పరిశీలిద్దాం.

''పరలోకరాజ్యము, తమ దివిటీలు పట్టుకొని పెండ్లికుమారుని ఎదుర్కొనుటకు బయలుదేరిన పదిమంది కన్యకలను పోలియున్నది. వీరిలో అయిదుగురు బుద్ధిలేని వారు, అయిదుగురు బుద్ధిగలవారు. బుద్ధిలేనివారు తమ దివిటీలు పట్టుకొని తమతోకూడ నూనె

తీసికొనిపోలేదు. బుద్ధిగలవారు తమ దివిటీలతో కూడ సిద్దెలలో నూనె తీసికొనిపోయిరి. పెండ్లికుమారుడు ఆలస్యము చేయగా వారందరూ కునికి నిద్రించుచుండిరి. అర్ధరాత్రివేళ ఇదిగో పెండ్లికుమారుడు, అతనిని ఎదుర్కొన రండి అను కేక వినబడెను. అప్పుడు ఆ కన్యకలందరు లేచి తమ దివిటీలను చక్కపరచిరి గాని. బుద్ధిలేని ఆ కన్యకలు మా దివిటీలు ఆరిపోవుచున్నవి గనుక మీ నూనెలో కొంచెము మాకియ్యుడని బుద్ధిగలవారినడిగిరి. అందుకు బుద్ధిగల కన్యకలు మాకును మీకును ఇది చాలదేమో, మీరు అమ్మువారియొద్దకు పోయి కొనుక్కొనుడని చెప్పిరి. వారు కొనబోవుచుండగా పెండ్లికుమారుడు వచ్చెను, అప్పుడు సిద్ధపడియున్నవారు అతనితోకూడ పెండ్లివిందుకు లోపలికి పోయిరి; అంతట తలుపు వేయబడెను. ఆ తరువాత తక్కిన కన్యకలు వచ్చి అయ్యా, అయ్యా, మాకు తలుపు తీయుమని అడుగగా, అతడు మిమ్ము నెరుగనని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను. ఆ దినమైనను గడియయైనను మీకు తెలియదు, గనుక మెలకువగా ఉండుడి."(మత్తయి 25:1-13).

ఈ ఉపమానంలోని ప్రాధమిక పాఠము ఏమి అయివున్నది? ఆదినము అయినను ఆఘడియ అయినను మీకు తెలియదు గనుక మెలుకువగా ఉండుడి అనే మాటను చివరి పదంగా మనం చూస్తాము.

మునుపటి అధ్యాయంలో తెలియజేసినట్లు ఈ ఉపమానాన్ని తనకు విధేయలుగా ఉండి అనుసరిస్తున్న సమీపస్తులైన శిష్యులతో యేసు ప్రభు ఈ ఉపమానాన్ని మాట్లాడి ఉన్నాడు (మత్తయి 24:3; మార్కు 13:3). ఈ ఉపమానమును బట్టి పేతురు, యాకోబు, యోహాను మరియు అంద్రేయ సిద్ధపాటు కలిగియుండక పోవుట సాధ్యం అయి ఉండవచ్చు అన్న సత్యాన్ని తెలియజేస్తుంది. అందునుబట్టి యేసు ప్రభువు వారిని హెచ్చరిస్తున్నాడు. ఇప్పుడు సిద్ధపడియున్నామని, తలంచువారు ఆయన నిజంగా వచ్చినప్పుడు సిద్దపడియుండకపోవుట సాధ్యమని ఈ ఉపమానము తెలియుజేస్తుంది. ఈ పదిమంది కన్యకలు మొదట్లో సిద్దవడియున్నారు, కాని వారిలో 5మంది సిద్దపాటు లేనివారయ్యారు. ఒకవేళ పెండ్లికుమారుడు త్వరగానే వచ్చివునింటే, ఆ పెండ్లి విందులోనికి మొత్తం ఆ పదిమంది కూడా ప్రవేశం పొందియుండేవారు

ఇక్కడ ఐదు మంది బుదిగలవారు ఐదుమంది బుద్ధిలేనివారు అని చెప్పుటలో గల ప్రాముఖ్యత ఏమిటి?అంటే క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు క్రీస్తును విశ్వసించినవారిలో సగం మంది సిద్ధపడి ఉంటారని అర్థమా? లేదు.

నూనె యొక్క ప్రాముఖ్యత ఏమిటి? అది పరిశుద్ధాత్మకు సాదృశ్యంగా ఉన్నట్లా? కాదు. పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందినవారే పరలోకంలో ప్రవేశిస్తారని అర్థమా? కాదు.

పెండ్లికుమారుడు మధ్యరాత్రిలో వచ్చుట అనగా యేసు ప్రభువు అర్ధరాత్రి వస్తాడని అర్థమా? కాదు.

ద్వారమునొద్ద బుద్ధిలేని కన్యకలను గుర్తించమని బుద్ధిగల కన్యకలను ఎందుకు పెండ్లికుమారుడు అడిగియుండలేదు! ఒకవేళ బుద్ధిలేని వారిని గుర్తించమని పెండ్లికుమారుడు

బుద్ధిగలవారిని అడిగి ఉనింటే, ఈ ఉపమాన ఉద్దేశ్యము తారుమారు అయ్యుండేది. తుదకు బుద్ధిలేని వారికి కూడా ప్రవేశం లభించేది.

బుద్ధిలేని వారు ఏమాత్రం వెలుగు లేకుండా నిద్రించుటకు వెళ్ళునట్లు, బుద్ధిలేని విశ్వాసులుకూడ ఆత్మీయ చీకటిలో నడుచుచు, ఆత్మీయంగా నిద్రిస్తూ ఏకంగా చివరికి తమ తీర్పుకు గురియగుచున్నారు అని మనం చెప్పవచ్చును. ఈ ఉపమానంలోని వివాహవిందునకు మరియు భవిష్యత్తులో జరగబోవు వివాహమహోత్సవమునకు పోలిక ఉండవచ్చును. వేర్వేరు అర్థాలు మరియు వివరాలు ఈ ఉపమానములో చేర్చక ఇంతవరకు మాత్రమే మనము గ్రహించాలి.

## ఫలము ఫలించుట

క్రీస్తు చెప్పిన గురుగులు మరియు గోధుమలు అను ఉపమానమును గురించి నేనెప్పుడు విననటువంటి ఒక ఘోరమైన వ్యాఖ్యానము ఒక ప్రసంగీకుడు చెబుతుండగా విన్నాను. మొదట ఈ ఉపమానం చదువుదాము.

“పరలోకరాజ్యము, తన పొలములో మంచి విత్తనము విత్తిన యొక మనుష్యుని పోలియున్నది. మనుష్యులు నిద్రించుచుండగా, అతని శత్రువు వచ్చి గోధుమల మధ్యను గురుగులు విత్తిపోయెను. మొలకలు పెరిగి గింజపట్టినప్పుడు గురుగులు కూడ అగుపడెను. అప్పుడు ఇంటి యజమానుని దాసులు అతనియొద్దకు వచ్చి అయ్యా, నీవు నీ పొలములో మంచి విత్తనము విత్తితివి గదా, అందులో గురులెక్కడనుండి వచ్చినవని అడిగిరి. ఇది శత్రువుచేసిన పని అని అతడు వారితో చెప్పగా, ఆ దాసులు మేము వెళ్లి వాటిని పెరికి కూర్చుట నీకిష్టమా? అని అతనిని అడిగిరి. అందుకతడు వద్దు; గురుగులను పెరుకుచుండగా, వాటితోకూడ ఒకవేళ గోధుమలను పెల్లగింతురు. కోతకాలమువరకు రెంటినికలిసి యెదుగనియ్యుడి; కోతకాలమందు గురుగులను ముందుగా కూర్చి వాటిని కాల్చివేయుటకు కట్టలు కట్టి, గోధుమలను నా కొట్టులో చేర్చి పెట్టుడని కోతగాండ్రతో చెప్పుదుననెను.”(మత్తయి 13:24-30).

దీనిగురించి ఆ ప్రసంగీకుడు ఇచ్చిన వివరణ:

గోధుమలు మరియు గురుగులు మొలచినప్పుడు రెండు ఒకేవిధంగా కనిపిస్తాయి. అవి గోధుమలో లేదా గురుగులో ఎవరూ చెప్పలేరు. అదేవిధంగా లోకములోను మరియు సంఘములోను ఉన్నది. ఎవరు నిజమైన క్రైస్తవులో ఎవరు అవిశ్వాసులో ఎవరు చెప్పలేరు. వారి జీవితాలను ఎలా జీవిస్తారో ఎవరూ గుర్తించలేరు, ఎందుకంటే అవిశ్వాసులకన్నా చాలా మంది క్రైస్తవులు క్రీస్తుకు విధేయులు కావటంలేదు. వారి హృదయాలు దేవునికి మాత్రమే తెలుసు, మరియు ఆయనే అంతమునందు వారిని గుర్తించి వేరుచేస్తాడు.

అయితే గోధుమలు మరియు గురుగుల ముఖ్య విషయం పైన చెప్పబడినది ఏమాత్రము కానేకాదు. నిజానికి అవిశ్వాసులనుండి విశ్వాసులు చాలా గుర్తించదగినవారు. 26వ వచనం ప్రకారం, గోధుమలు పెరిగి గింజపట్టినప్పుడు గురుగులు కూడ నాటబడినట్లు ఆ దాసులు

గుర్తించారు. ఈ గురుగులు ఎలాంటి ఫలములు ఫలించవు, గనుక వారు వాటిని సులభముగా గుర్తించగలిగారు. యేసుప్రభువు ఈ ఫలములేని గురుగులను అనీతిమంతులతో పోల్చాడు, వీరు చివరికి కూర్చబడి నరకములోనికి త్రోయబడతారు. ఇదే దాని ప్రత్యేకతని నేను అనుకొనుచున్నాను.

ఉపమానములోని ప్రాథమిక విషయాలు చాలా స్పష్టంగావున్నవి. నిజంగా రక్షింపబడినివారు ఫలిస్తారు; రక్షించబడనివారు ఫలించరు. రక్షింపబడియున్నా వారిమధ్య నివసించుచున్న దుష్టులను దేవుడు తీర్పుతీర్చనప్పటికీ ఒకరోజు వారందరినీ నీతిమంతుల యొద్దనుండి వేరుచేసి నరకములోనికి త్రోసివేస్తాడు.

యేసుప్రభువు ఈ ఉపమానము యొక్క వివరణను ఇచ్చియున్నారు. ఆయన వివరించిన దానికన్నాఎక్కువ వెదకటం అంత అవసరం లేదు.

"మంచివిత్తనము విత్తువాడు మనుష్యకుమారుడు; పొలము లోకము; మంచి విత్తనములు రాజ్యసంబంధులు; గురుగులు దుష్టుని సంబంధులు; వాటిని విత్తిన శత్రువు అపవాది; కోత యుగసమాప్తి; కోతకోయువారు దేవదూతలు. గురుగులు ఏలాగు కూర్చబడి అగ్నిలో కాల్చివేయబడునో అలాగే యుగసమాప్తియందు జరుగును. మనుష్య కుమారుడు తన దూతలను పంపును; వారాయన రాజ్యములో నుండి ఆటంకములగు సకలమైనవాటిని దుర్నీతిపరులను సమకూర్చి అగ్నిగుండములో పడవేయుదురు. అక్కడ ఏడ్పును పండ్లుకొరుకుటయును ఉండును. అప్పుడు నీతిమంతులు తమ తండ్రి రాజ్యములో సూర్యునివలె తేజరిల్లుదురు. చెవులుగలవాడు వినునుగాక." (మత్తయి 13:36-43).

## అతిశయోక్తి

బైబిలులో మనం కనుగొనే రెండవ రూపకభాషను "అతిశయోక్తి" అంటారు. ఏదైన ఒక విషయాన్ని నొక్కిచెప్పాలన్న ఉద్దేశ్యంతో దానిని గోరింతలు కొండంతలుగా చెప్పుటయే అతిశయోక్తి అనవచ్చు. ఒకతల్లి తన బిడ్డతో "నిన్ను రాత్రి భోజనానికి రమ్మని వెయ్యిసార్లు పిలిచాను" అంటుంది. దీనినే అతిశయోక్తిగా చెప్పటం అంటారు. బైబిలులో అతిశయోక్తి అన్నమాటకు యేసు ప్రభువు, నీ కుడిచెయ్యి నరికివేయుము అన్న మాట చక్కని ఉదాహరణము:

"నీ కుడిచెయ్యి నిన్నభ్యంతర పరచినయెడల దాని నరికి నీయొద్దనుండి పారవేయుము; నీ దేహమంతయు నరకములో పడకుండ నీ అవయవములలో ఒకటి నశించుట నీకు ప్రయోజనకరము గదా." (మత్తయి 5:30).

నిజంగా యేసుప్రభువు, మనము మన కుడిచేయి ఉపయోగించి పాపము చేయుచున్నచో దానిని నరికివేయుమని చెప్పి ఉనింటే మనమందరం ఈపాటికి మన కుడిచేతులను పోగొట్టుకొని ఉండాలి! అవును పాపము యొక్క సమస్య చేతులలో లేదు. దీనికంటే ఈ పాపము మనలను నరకంలోనికి తీసుకొనివెళుతుందని పాపములో పడునట్లుచేయు శోధనలను తొలగించుకోవటం ద్వార పాపమును నివారించవచ్చని యేసు బోధిస్తున్నాడు.

# ఆంథ్రపోమార్ఫిసం

## (మనుష్య లక్షణాలను దేవుని మీద అన్వయించటం)

లేఖనాలలో మనం కనుగొనే 3వ రూపక భాష ఆంథ్రపోమార్ఫిసం. ఆంథ్రపోమార్ఫిసం అనగా మనము దేవుని గురించి సులభంగా అర్థంచేసుకొనుటకు మానవుల గుణలక్షణాలను దేవునికి అపాదించు భావనయైయున్నది. ఉదాహరణకు ఆది 11:5లో మనం చదువుతాము:

"యెహోవా నరుల కుమారులు కట్టిన పట్టణమును గోపురమును చూడ దిగివచ్చెను" (ఆది 11:5).

ఇది ఒక విధమైన ఆంథ్రపోమార్ఫసం ఎందుకంటే ప్రజలు ఏమి కట్టుచున్నారో చూచుటకు సర్వజ్ఞానియైన దేవుడు నిజంగా పరలోకంనుండి బాబేలుకు ప్రయాణము చేయుట అనునది అసహజమైయున్నది!

బైబిలులో దేవుని శరీరభాగాలుగా వివరించే దేవుని శరీరం, చేతులు, ముక్కు, కళ్ళు మరియు తలవెంట్రుకలు లాటివన్నీ ఆంథ్రోపోమార్ఫిసం అయియున్నదని బైబిలు పండితులు తెలియజేస్తున్నారు. సర్వశక్తుడైన దేవుడు అలాంటి మానవ అవయువ భాగాలు కలిగియుండనే యుండడు.

కాని అనేక కారణాలనుబట్టి ఈ విషయంతో నేను అంగీకరించటలేదు. మొదటిగా మనము 'దేవుని పోలికచొప్పున' సృష్టించబడ్డామని లేఖనములు స్పష్టంగా బోధిస్తున్నాయి.

"దేవుడు-మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము" (ఆది 1:26).

కొంతమంది అంటారు, ఈ పోలిక అనునది మన స్వంత చిత్తబుద్ధిలోను, నీతి బాధ్యతలోను, ఆలోచించి కారణాలను తరచిచూడగల సామర్థ్యాలు కలిగివుండుటకు సృష్టించబడ్డాము. అయినప్పటికీ ఆది 1:26కు పోలియున్న మరొక వచనం ఆ తర్వాత అధ్యాయంలో కనిపిస్తుంది.

"ఆదాము నూట ముప్పది యేండ్లు బ్రతికి తన పోలికగా తన స్వరూపమున కుమారుని కని అతనికి షేతు అను పేరు పెట్టెను" (ఆది 5:3).

దీనిని బట్టి షేతు శారీరకంగా తన తండ్రిని పోలియున్నాడని అర్థమవుతున్నది. ఆది 5:3లోని వాక్యమునకు అర్థం ఈ విధంగావున్నచో ఆలాంటి అర్థమే ఆది 1:26లో కూడా మనం తీసుకోవచ్చు. సహజ ఆలోచన మరియు సరియైన అవగాహన ఇది సరియైనదని తెలియజేస్తున్నది.

ఇంకాచెప్పాలంటే దేవుని చూచిన బైబిలు గ్రంథకర్తలు వ్రాసిన వర్ణనలు మనం బైబిలులో చూడగలము. ఉదాహరణకు మోషే, 73 మంది ఇతర ఇశ్రాయేలీయులతో పాటు దేవుని చూశాడు.

"తరువాత మోషే అహరోను నాదాబు అబీహు ఇశ్రాయేలీయుల

పెద్దలలో డెబ్బదిమందియు ఎక్కిపోయి ఇశ్రాయేలీయుల దేవుని చూచిరి. ఆయన పాదముల క్రింద నిగనిగలాడు నీలమయమైన వస్తువువంటిదియు ఆకాశమండలపు తేజము వంటిదియు ఉండెను. ఆయన ఇశ్రాయేలీయుల లోని ప్రధానులకు ఏ హానియు చేయలేదు; వారు దేవుని చూచి అన్నపానములు పుచ్చుకొనిరి." (నిర్గమ 24:9-11).

దేవునికి కాళ్లు, చేతులు ఉన్నాయా అని మోషేను అడిగితే ఆయన ఏమిచెప్పియుండే వాడు?[34]

ప్రవక్త దానియేలు కూడ తండ్రియైన దేవుని మరియు కుమారుడైన దేవుని యొక్క దర్శనాన్ని పొందాడు.

"మహా వృద్ధుడొకడు కూర్చుండెను. ఆయన వస్త్రము హిమమువలె ధవళముగాను, ఆయన తలవెంట్రుకలు శుద్ధమైన గొఱ్ఱెబొచ్చువలె తెల్లగాను ఉండెను. ఆయన సింహాసనము అగ్నిజ్వాలలవలె మండుచుండెను; దాని చక్రములు అగ్నివలె ఉండెను. అగ్నివంటి ప్రవాహము ఆయనయొద్దనుండి ప్రవహించుచుండెను. వేవేలకొలది ఆయనకు పరిచారకులుండిరి; కోట్లకొలది మనుష్యులు ఆయనయెదుట నిలిచిరి, తీర్పుతీర్చుటకై గ్రంథములు తెరువబడెను. రాత్రి కలిగిన దర్శనములను నేనింక చూచుచుండగా, ఆకాశమేఘారూఢుడై మనుష్య కుమారునిపోలిన యొకడు వచ్చి, ఆ మహావృద్ధుడగువాని సన్నిధిని ప్రవేశించి, ఆయన సముఖమునకు తేబడెను. సకల జనులును రాష్ట్రములును ఆ యా భాషలు మాటలాడువారును ఆయనను సేవించునట్లు ప్రభుత్వమును మహిమయు ఆధిపత్యమును ఆయన కీయబడెను. ఆయన ప్రభుత్వము శాశ్వతమైనది, అదెన్నటికిని తొలగిపోదు; ఆయన రాజ్యము ఎప్పుడును లయముకాదు" (దానియేలు 7:9-10, 13-14).

దేవునికి తెల్లని వెంట్రుకలు మరియు సింహాసనము మీద కూర్చోగలగడానికి తగిన రూపము కలిగియున్నాడా అని దానియేలును అడిగియున్నట్లయితే ఆయన ఏమిచెప్పి యుండేవాడు?

వీటంతటినిబట్టి దేవుడు రక్తమాంసములతో చేయబడినవాడు కాక, ఆత్మస్వరూపియై (యోహాను 4:24) మనుష్యుల రూపమునకు పోలిన ఒక మహిమకరమైన రూపాన్ని కలిగియున్నాడని నేను నమ్ముచున్నాను.

ఏ వాక్యము అక్షరార్థంగా మరియు ఏది రూపక మరియు పోలికలతో వివరించాలో

---

[34] దేవుడు "నడిచి వెళ్ళుతుండగా" మోషే ఆయన వెనుక భాగాన్ని చూశాడు. మోషే తన ముఖమును చూడకూడదన్న ఉద్దేశ్యంతో దేవుడు తన హస్తమును అడ్డుగా పెట్టాడు. నిర్గమ 33:18-23 చూడుము.

ఎలా మనము వివేచించగలము? కారణభూతముగా ఆలోచించగల ఎవరికైన అది సులువే. వ్రాయబడిన వాక్యమును రూపకముగా మరియు పోల్చిచెప్పు విధానముకన్నా సరియైన మరే మార్గము లేనప్పుడు తప్ప సమస్తమును అక్షరార్థముగా వ్యాఖ్యానము చేయవలెను. ఉదాహరణకు పాతనిబంధనలోని ప్రవక్తల మరియు ప్రకటన గ్రంథము అనేక పోలికలతో నిండియున్నవి. వీటిలో కొన్ని మాత్రమే వివరించబడినవి మరికొన్ని వివరించబడలేదు. కాని ఈ 'పోలికలను' గుర్తించుట అంత క్లిష్టమైన పని కాదు.

**రెండవ నియమం: సందర్భానుసారముగా చదవటం. ప్రతి వాక్యభాగము దాని ముందు మరియు వెనుక ఉన్న వాక్య భాగములను పూర్తి బైబిలు వెలుగులో వాఖ్యానించాలి. అవసర మైనప్పుడల్లా చారిత్రక మరియు ఆచార సాంప్రదాయాల సందర్భమును కూడ పరిగణలోనికి తీసుకోవాలి.**

బైబిలును సరిగా వాఖ్యానించలేక పోవడానికి వాక్యము చదువుచున్నప్పుడు అందులో ఉన్న సందర్భాన్ని పరగణలోనికి తీసుకోక పోవడమే ప్రధాన కారణమై యున్నది. సందర్భంనుంచి లేఖనభాగాన్ని వేరుచేసి నీవు చెప్పాలనుకున్నది చెప్పవచ్చు. ఉదాహరణకు బైబిలు దేవుడు లేడని చెప్తుందన్న సంగతి నీకు తెలుసా? 14వ కీర్తనలో "దేవుడు లేడు" అని మనం చదువుతాము(కీర్తన 14:1). అమాటలకు సరియైన భావము చెప్పాలంటే మనము ఆ మాటలను సందర్భానుసారంగా చదవాలి. "బుద్ధిహీనుడు తన హృదయములో అనుకొనును" "దేవుడు లేడని" (కీర్తన 14:1). ఇప్పుడు ఈ వచనానికి పూర్తిగా అర్థం ఆపాదించబడింది.

మరో ఉదాహరణ: ఒకసారి క్రైస్తవుడు "అగ్నితో బాప్తిస్మము" పొందవలసిన అవసరతనుగూర్చి ఒక బోధకుడు ప్రసంగించుట నేను విన్నాను. ఆయన మత్తయి 3:11లో బాప్తిస్మమిచ్చు యోహాను చెప్పిన మాటలను చదువుచు ప్రారంభించాడు.

"మారుమనస్సు నిమిత్తము నేను నీళ్లలో మీకు బాప్తిస్మమిచ్చుచున్నాను; అయితే నా వెనుక వచ్చుచున్నవాడు నాకంటె శక్తిమంతుడు; ఆయన చెప్పులు మోయుటకైనను నేను పాత్రుడను కాను; ఆయన పరిశుద్ధాత్మలోను, అగ్నితోను మీకు బాప్తిస్మమిచ్చును" (మత్తయి 3:11).

ఈ ఒక్క వచనాన్ని ఆధారంచేసుకొని ఆయన ఒక ప్రసంగాన్ని తయారు చేశాడు. ఆయన ఈ విధంగా చెప్పినట్లు నాకు జ్ఞాపకం "పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందుట సరిపోదు, బాప్తిస్మమిచ్చు యోహాను ప్రకటించినట్లుగా అగ్నితో కూడా బాప్తీస్మము ఇవ్వాలని కోరుచున్నాడు", ఇంకా ఆయన వివరించినదేమంటే, ఒకసారి నీవు అగ్నిచేత బాప్తిస్మము పొందినప్పుడు ప్రభువు పని పట్ల పట్టుదల నీకు పెరుగుతుంది. చివరిగా ఆయన "అగ్నితో బాప్తిస్మము" పొందాలనుకొన్న వారికొరకు పిలుపునిచ్చాడు.

దురదృష్టవశాత్తు ఈ ప్రసంగీకుడు లేఖనం యొక్క సందర్భాన్ని దృష్టిలో ఉంచుకొనకుండా ఒక పెద్ద పొరపాటు చేసియున్నాడు.

యేసు అగ్నిచేత బాప్తిస్మమిస్తాడను మాటనుబట్టి బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క ఉద్దేశ్యమేమైయుండవచ్చును? జవాబును కనుగొనుటకొరకు, ఈ వచనాలను చదివితే చాలు మరియు తరువాత వచనం కూడ చదవాలి. ఈ వచనానికి ముందున్న రెండువచనాలతో ప్రారంభిద్దాం. అక్కడ యోహాను ఈ విధంగా చెప్పాడు:

"అబ్రాహాము మాకు తండ్రి అని మీలో మీరు చెప్పుకొన తలంచవద్దు; దేవుడు ఈ రాళ్లవలన అబ్రాహామునకు పిల్లలను పుట్టింపగలడని మీతో చెప్పుచున్నాను. ఇప్పుడే గొడ్డలి చెట్లవేరున ఉంచబడియున్నది గనుక మంచి ఫలము ఫలింపని ప్రతి చెట్టును నరకబడి అగ్నిలో వేయబడును" (మత్తయి 3:9-10)

ఆకాలంలో ఉన్న యోహాను యొక్క శ్రోతలలో కనీసం కొంతమంది యూదులు రక్షణ అనేది వంశానుక్రమమును బట్టి వస్తుందని నమ్మేవారు. కాబట్టి యోహానుయొక్క ప్రసంగం సువార్తీకరణదైయున్నది.

అంతేకాకుండా రక్షణపొందని వారు నరకంలోకి త్రోయబడు ప్రమాదములో ఉన్నారని యోహాను హెచ్చరిస్తున్నట్లుగా మనం చూస్తున్నాం. యోహాను 10వ వచనములో మాట్లాడుతున్న అగ్ని 11వ వచనంలో ఉన్న అగ్ని రెండు ఒకటేనన్న ముగింపునకు మనం రావచ్చును.

12వ వచనమును చదివినప్పుడు ఈ సత్యం ఇంకా స్పష్టమవుతుంది.

"ఆయన చేట ఆయన చేతిలో ఉన్నది; ఆయన తన కళ్లమును బాగుగా శుభ్రము చేసి గోధుటమలను కొట్టులోపోసి, ఆరని అగ్నితో పొట్టును కాల్చి వేయునని వారితో చెప్పెను." (మత్తయి 3:12)

10 మరియు 12 ఈ రెండు వచనాలలో యోహాను మాట్లాడుచున్న అగ్ని నరకాగ్ని అయ్యున్నది. 12వ వచనంలో ఉదాహరణగా యేసు ప్రభువు ప్రజలను రెండు గుంపులుగా విభజిస్తాడని చెప్పాడు. గోధుమలను ఆయన కొట్లలో కూరుస్తాడని పొట్టును ఆరని అగ్నితో దహించివేస్తాడని యోహాను తెలియజేశాడు.

ఈ ముందు వెనుక ఉన్న వాక్యాలను గనుక పరిశీలిస్తే విశ్వాసులను యేసు పరిశుద్ధాత్మతో బాప్తిస్మము, అవిశ్వాసులనైతే అగ్నితోను బాప్తిస్మమిస్తాడు అని యోహాను యొక్క ఉద్దేశ్యమై యుండవచ్చు. ఇది దీని ఉద్దేశ్యమైయున్నది కాబట్టి క్రైస్తవులు అగ్నిచేత బాప్తిస్మమొందాలని ఎవరూ బోధించకూడదు.

ఈ వాక్యాలలో ఉన్న సందర్భాలతోపాటు క్రొత్త నిబంధనను కూడ పరిశీలించాలి. అపొస్తలులకార్యంలో క్రైస్తవులు అగ్నిచేత బాప్తిస్మము పొందినారని ఎక్కడైనా ఉదాహరణ ఉన్నదా? లేదు. అతిసమీపముగా కనిపించేది  లూకా భక్తుడు పెంతుకోస్తు దినముగూర్చి ఇచ్చిన వివరణ. యేసు శిష్యులు పరిశుద్ధాత్మచేత బాప్తిస్మము పొందారు మరియు అగ్నిజ్వాలలవంటి నాలుకలు వారి తలలమీద వ్రాలాయి. కాని ఇదే "అగ్నితో బాప్తిస్మము" అని లూకా ఎప్పుడూ చెప్పలేదు. అంతేకాక ఈ "అగ్నిబాప్తిస్మము గురించి" పత్రికలలో ఎక్కడైన మనం చూడగలమా? లేదు.   కాబట్టి ఏ క్రైస్తవుడు కూడా అగ్నిబాప్తిస్మము గురించి

అపేక్షించకూడదు అన్న నిర్ధారణకు రావటం క్షేమకరం.

## లేఖనములనుండి బయలుదేరిన తప్పుడు సువార్త

సందర్భాన్ని సరిగా పరగణలోనికి తీసుకునే విషయంలో విఫలమగుటనుబట్టి అనేకసార్లు ప్రసంగీలులు మరియు బోధకులు సువార్తను సరిగా వాఖ్యానించలేక పోవుచున్నారు. లేఖనాలను తప్పుగా బోధిస్తున్నారు. ఈ కారణాన్నిబట్టి దేవుని కృపనుగూర్చిన బోధన అధికముగా కనిపిస్తుంది.

ఉదాహరణకు ఎఫెసి 2:8లో ఉన్న రక్షణ అనేది కేవలం దేవుని కృపను బట్టే కాని మనం చేయుపనులనుబట్టి కాదు అనుమాట సందర్భాన్ని వదిలివేసి వ్యాఖ్యానించబడింది కాబట్టి అది సరికాని సువార్త వ్యాప్తికి కారణమైంది. పౌలు వ్రాసినదేమనగా:

"మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియలవలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు" (ఎఫెసీ 2:8-9).

చాలామంది పౌలు చేసిన ప్రకటనలో రక్షణ కేవలం కృపద్వారానేనని, అది ఒక బహుమానము మన క్రియలవలన కాదని అన్నదాని మీదనే దృష్టివుంచుతారు.దానినుంచి అనేక వందల లేఖనాలు సాక్ష్యానికి వ్యతిరేకంగా పరిశుద్ధతకు రక్షణకు మధ్య సంబంధంలేదని చెబుతారు. రక్షణకు మారుమనస్సుకూడా అవసరం లేదని చెప్పేంత దూరం వారు వచ్చారు. ఈ విదంగా సందర్భం వదిలివేయుటనుబట్టి సరిగా వివరించబడని లేఖనభాగములకు ఇది ఒక చక్కటి ఉదాహరణ.

మొదటిగా పూర్తిగా ఈ వాఖ్యభాగాన్ని పూర్తిభావంతో పరగణలోనికి తీసుకుందాము. మనం కృపద్వార రక్షించబడుచున్నామని పౌలు చెప్పుట లేదుకాని, మనం "విశ్వాసమునుబట్టి కృపద్వార రక్షించబడ్డామని తెలియజేశాడు." రక్షణపొందుటలో కృప ఎంత ప్రాముఖ్యమైనదో విశ్వాసముకూడ అంతే ప్రాముఖ్యమైనది. యాకోబు 2:14-26 ప్రకారం క్రియలులేని విశ్వాసం మృతం, ఉపయోగంలేదు, రక్షించలేవు. కాబట్టి పరిశుద్ధత రక్షణలో భాగం కాదని పౌలు బోధించుట లేదు. మనలను రక్షించేది మనసొంత ప్రయత్నాలు కావు, మన రక్షణకు ఆధారం కృప అని తెలియజేస్తున్నాడు. దేవుని కృప లేకుండా మనం ఎన్నటికీ రక్షించబడలేము, కాని ఆ కృపకు విశ్వాసముతో మనం ప్రతిస్పందించుటద్వారా మాత్రమే మన జీవితాల్లో రక్షణ కన్పిస్తుంది. విధేయత రక్షణ యొక్క ఫలితం మరియు నిజమైన ఫలము. సందర్భాన్ని బట్టి ఎంతో దూరంపోకుండా తరువాత వచనాన్ని మనం గమనిస్తే అది సరిపోతుంది. పౌలు చెబుతున్నాడు:

"వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్ క్రియలు చేయుటకై, మనము క్రీస్తు యేసునందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము." (ఎఫెసీ 2:10).

పరిశుద్ధాత్మద్వార మనం నూతనస్థితిని పొందుటకు కారణం, మనం క్రీస్తునందు నూతన సృష్టి కాబడుటకు, విధేయతతో మంచి పనులతో నడుచుటకు పౌలు యొక్క రక్షణ

సూత్రం ఈ విధంగా ఉంది.

కృప + విశ్వాసము = రక్షణ + విధేయత

కృప మరియు విశ్వాసము కలిగి విధేయతను తీసివేస్తే అది రక్షణ అవుతుంది. బైబిలు ప్రకారం అది తప్పుడు బోధ అయి ఉన్నది.

పౌలు వ్రాసిన మాటలు సంధర్భానుసారంగా ఇంక కొంచెం చదివితే పౌలు ప్రసంగించిన అన్ని ప్రాంతాలలో లాగానే ఎఫెసులోనిసంఘం పరిస్థితి కూడా అలాగే ఉందని మనం కనుగొంటాము. క్రొత్తగా మార్పుచెందిన అన్యులకు తమ రక్షణ కావాలంటే వాళ్ళు సున్నతి చేయించుకొని మోషే ధర్మశాస్త్రంలోని కొన్ని ఆచారపద్ధతులు పాటించాలని యూదులు బోధించుచున్నారు. కార్యాలు రక్షించలేవు అని పౌలు వ్రాసినప్పుడు తన మనస్సులో సున్నతి మరియు ఆచారపద్ధతులను గుర్తుంచుకొని వ్రాశాడు. (ఎఫెసీ 2:11-22).

ఇంకా కొంచెం ముందు మనం చదివితే, ఎఫెసి పత్రిక మొత్తము మనం పరిగణలోనికి తీసుకున్నట్లయితే రక్షణకు పరిశుద్ధత అవసరమని పౌలు నమ్ముచున్నట్లు మనకు స్పష్టమవుతుంది.

“మీలో జారత్వమే గాని, యే విధమైన అపవిత్రతయే గాని, లోభత్వమేగాని, వీటి పేరైనను ఎత్తకూడదు, ఇదే పరిశుద్ధులకు తగినది. కృతజ్ఞతావచనమే మీరుచ్చరింపవలెను గాని మీరుబూతులైనను, పోకిరిమాటలైనను, సరసోక్తులైనను ఉచ్ఛరింపకూడదు; ఇవి మీకు తగవు. వ్యభిచారియైనను, అపవిత్రుడైనను, విగ్రహారాధికుడైయున్న లోభియైనను, క్రీస్తుయొక్కయు దేవునియొక్కయు రాజ్యమునకు హక్కుదారుడు కాడను సంగతి మీకు నిశ్చయముగా తెలియును. వ్యర్థమైన మాటలవలన ఎవడును మిమ్మును మోసపరచ నియ్యకుడి; ఇట్టి క్రియలవలన దేవుని ఉగ్రత అవిధేయులైనవారిమీదికి వచ్చును.”(ఎఫెసీ 5:3-6).

అవినీతికలిగి, ద్వేషము, దురాశకలిగిన వారిని కృప రక్షిస్తుంది అనుకుంటే పౌలు ఇలాంటి మాటలు వ్రాసిఉండేవాడుకాదు. ఎఫెసి 2:8-9లో వ్రాయబడిన మాటల భావము ఎఫెసి పత్రిక మొత్తమును పరిగణలోనికి తీసుకుంటేనే మనం సరిగా అర్థం చేసుకోగలము.

## గలతీయుల విఫలం

పౌలు గలతీయులకు వ్రాసిన పత్రికలోని మాటలు కూడ ఇదేవిధంగా అసందార్భానుసారంగా వక్రీకరించబడ్డాయి. పౌలు గలతీయులకు వ్రాసిన పత్రికలో దేనినైతే సరిచేయాలనుకున్నాడో అదే వక్రీకరించబడిన సువార్త అయినది.

గలతీయుల పత్రిక అంతా “రక్షణ కేవలం విశ్వాసం ద్వారానేకాని ధర్మశాస్త్రము ద్వారకాని, పనుల ద్వారాకాని కాదు” అనే సారాంశముతో ఉంది. కాని పరలోక ప్రవేశానికి పరిశుద్ధత అవసరంలేదని పౌలు మాటల అర్థమా? ఏమాత్రంకాదు.

మొదటిగా పౌలు గలతీయులోనికి వచ్చిన యూదులను ఎదుర్కొనుచున్నాడు. అ యూదులు క్రొత్తగా మారిన వారికి సున్నతిపొంది, మోషే ధర్మశాస్త్రాన్ని అనుసరిస్తేనే తప్ప రక్షణపొందరని బోధించుచున్నారు. ఈ పత్రికలో సున్నతిని గూర్చిన విషయం పౌలు అనేకసార్లు

ప్రస్తావించాడు. ఇశ్రాయేలీయుల ధర్మశాస్త్రము కూడ ఇదే బోధిస్తుంది (గలతీ 2:3,7-9,12,5:2-3, 6,11; 6:12-13, 15).

గలతీలో ఉన్న క్రైస్తవులు క్రీస్తు ఆజ్ఞలకు మరియెక్కువగా లోబడుతున్నారా అన్న విషయాన్ని ఇక్కడ పౌలు పరిగణలోనికి తీసుకోవడంలేదు, వారు తమ రక్షణ నిమిత్తం ఏమాత్రం క్రీస్తుపై విశ్వాసముంచకుండా మోషే ధర్మశాస్త్రమును పాటిస్తూ, సున్నతి మరియు వారి బలహీనమైన ప్రయత్నాలపై దృష్టివుంచుతున్నందుకు బాధపడుతున్నాడు.

గలతీయుల పత్రికను పూర్తిగా మనం పరిగణలోనికి తీసుకున్నప్పుడు 5వ అధ్యాయములో ఉన్న విషయాన్ని మనం గుర్తించినట్లయితే:

"మీరు ఆత్మచేత నడిపంపబడినయెడల ధర్మశాస్త్రమునకు లోనైనవారు కారు. శరీరకార్యములు స్పష్టమైయున్నవి; అవేవనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, బేధములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితోకూడిన ఆటపాటలు మొదలైనవి. వీటినిగూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను. "(గలతీ 5:18-21).

పౌలు, గలతీయులు అపరిశుద్ధముగా ఉండినను పరలోకాన్ని చేరగలరు అని చెప్పాలనుకుంటే ఈ పైమాటలు ఎన్నటికీ వ్రాసివుండేవాడు కానేకాదు. అపరిశుద్ధులు పరలోకానికి వెళ్తారన్న సందేశం కాకుండా, దేవుని కృపను, యేసు చేసిన త్యాగమును, వ్యర్థము చేసి సున్నతి మరియు మోషే ధర్మశాస్త్రము ద్వారా రక్షణ సంపాదించాలనుకొనేవారు రక్షణను పొందలేరు అన్న సందేశాన్ని తెలియజేస్తున్నాడు. సున్నతి రక్షణను తీసుకొనిరాదు. యేసునందు విశ్వాసం రక్షణను తెచ్చి విశ్వాసులను పరిశుద్ధమైన నూతన సృష్టిగా మారుస్తుంది.

"క్రొత్త సృష్టి పొందుటయేగాని సున్నతి పొందుటయందేమియు లేదు, పొందకపోవుటయందేమియు లేదు." (గలతీ 6:15).

వీటన్నిటినిబట్టి లేఖనాలను వ్యాఖ్యానించునప్పుడు సందర్భాన్ని పరిగణలోనికి తీసుకోవటం ఎంత ప్రాముఖ్యమో తెలియజేస్తుంది. సందర్భాన్ని పట్టించుకోక పోవటం ద్వార సువార్తకు పెడర్థాలు తీసే అవకాశం ఉంటున్నది. సేవకుల హృదయాల్లోని ఈ నిర్లక్ష్యధోరణిని చూస్తే ఆశ్చర్యమేస్తోంది, ఇది ఉద్దేశ్యపూర్వకంగా చేయబడిన కార్యం. ఉదాహరణకు ఒకసారి నేను, ఒక ప్రసంగీకుడు ఇలా చెప్పటం విన్నాను. "మనం సువార్తను ప్రకటించేటప్పుడు దేవుని ఉగ్రతను గూర్చి మనం ఏమాత్రం చెప్పకూడదు, ఎందుకంటే "దేవుని అనుగ్రహం మారుమనస్సు పొందుటకు నిన్ను ప్రేరేపించుచున్నది" అని బైబిలు తెలియజేస్తుంది (రోమా 2:4). కాబట్టి దేవుని ప్రేమ మరియు దయను గురించి మాట్లాడుటయే సువార్తను సరిగా ప్రకటించుటయని, ఆయన చెబుతూ ఉన్నాడు. అది ప్రజలను మారుమనస్సుకు నడిపిస్తుందని ఆయన ఊహ అయివున్నది.

కాని ఈ బోధకుడు ఉపయోగించిన ఏకాంత వచనాన్ని సందర్భానుసారంగా రోమా

పత్రిక రెండవ అధ్యాయం నుంచి చదివితే దేవుని పరిశుద్ధమైన ఉగ్రత మరియు తీర్పును గురించి మనం కనుగొంటాము. ఈ ప్రసంగీకుడు చెప్పిన దానితో పౌలు యొక్క భావం కలిసే అవకాశం ఏమాత్రం లేదని ఆ సందర్భం తెలియజేస్తోంది.

"అట్టి కార్యములు చేయువారి మీద దేవుని తీర్పు సత్యమును అనుసరించినదే అని యెరుగుదుము. అట్టి కార్యములు చేయువారికి తీర్పు తీర్చుచు వాటినే చేయుచున్న మనుష్యుడా, నీవు దేవుని తీర్పు తప్పించు కొందువని అనుకొందువా? లేదా, దేవుని అనుగ్రహము మారుమనస్సు పొందుటకు నిన్ను ప్రేరేపించుచున్నదని యెరుగక, ఆయన అనుగ్రహ ఐశ్వర్యమును సహనమును దీర్ఘశాంతమును తృణీకరించుదువా? నీ కాఠిన్యమును, మార్పు పొందని నీ హృదయమును అనుసరించి, ఉగ్రత దినమందు, అనగా దేవుని న్యాయమైన తీర్పు బయలుపరచబడు దినమందు నీకు నీవే ఉగ్రతను సమకూర్చుకొనుచున్నావు. ఆయన ప్రతివారికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలమిచ్చును. సత్ క్రియను ఓపికగా చేయుచు, మహిమను ఘనతను అక్షయతను వెదకువారికి నిత్యజీవము నిచ్చును. అయితే భేధములు పుట్టించి, సత్యమునకు లోబడక దుర్నీతికి లోబడువారి మీదికి దేవుని ఉగ్రతయు రౌద్రమును వచ్చును. దుష్కార్యము చేయు ప్రతి మనుష్యుని ఆత్మకు, మొదట యూదునికి గ్రీసుదేశస్తునికికూడ, శ్రమయు వేదనయు కలుగును."(రోమా 2:2-9).

పౌలు సూచించే దేవుని అనుగ్రహము ఎలాంటిదంటే ఆయన తన ఉగ్రతను ఆలస్యము చేయుటలో తన దయను చూపిస్తున్నాడు. ఇలాంటి సందర్భ వెలుగులో ఎలా ఆ బోధకుడు అలాంటి ప్రకటనలు చేయగలిగాడు, బహిరంగముగా అనేక మంది బోధకులు ఉదాహరణలతో పాపులు మార్పుచెందమని హెచ్చరించాడు.

## లేఖనముల మధ్య ఉన్న పొంతన

బైబిలు గ్రంధము ఒకరిచేతనే ప్రేరేపించబడింది కనుక, అందులో ఉన్న సమాచారం కూడా ఆదినుంచి అంతంవరకు ఒకే విధంగా ఒకదానికి ఒకటి పొంతన కలిగి ఉంటాయి. కాబట్టి ఇవ్వబడిన వాఖ్యభాగమును దేవుడు అనుకొనిన అర్ధాన్ని మనం వాఖ్యానించగలగటానికి సందర్భముపై మనము ఆధారపడవచ్చును. దేవుడు ఒక విషయాన్ని గూర్చి ఒక వచనానికి వ్యతిరేకముగా మరొక వచనంలో తెలియజేయడు. ఒకవేళ అలా మనకు అనిపిస్తే ఆ రెండు సరియైన అర్థాన్నిచ్చేంతవరకు మనము చదువుతూఉండాలి. ఉదాహరణకు యేసు ప్రభువు కొండ మీద ప్రసంగంలో అనేక సార్లు మొదటిగా మనం చూస్తే ఒక దానికి ఒకటి వ్యతిరేకంగా ఉన్నట్లు పాతనిబంధనలోని ధర్మశాస్త్రపు తప్పులు సరిచేస్తున్నట్లుగా అనిపిస్తుంది. ఉదాహరణకు

"కంటికి కన్ను, పంటికి పల్లు అని చెప్పబడిన మాట మీరు విన్నారు గదా. నేను మీతో చెప్పునదేమనగా దుష్టుని ఎదురింపక, నిన్ను కుడిచెంపమీద కొట్టువాని వైపునకు ఎడమచెంపకూడ త్రిప్పుము." (మత్తయి 5:38-39).

యేసు నేరుగా మోషే ధర్మశాస్త్రమునుంచి ఎత్తిచూపి తాను చూపించిన ఆ ధర్మశాస్త్రమునకు వ్యతిరేకముగా చెప్పినట్లు మనకు అనిపిస్తుంది. ఆయన చెప్పిన మాటలను

మనం ఎలా వ్యాఖ్యానించగలం? దేవుడు ఈ ప్రాముఖ్యమైన నీతి/ధర్మం విషయంలో తన మనస్సు మార్చుకున్నాడా? పగతీర్చుకోవటం అనేది పాతనిబంధనలో అనుమతించబడి క్రొత్త నిబంధనలో అనుమతించబడుటలేదా? దీనికి సందర్భము మాత్రమే సహాయము చేయగలదు.

యేసు ప్రభువు ప్రాధమికంగా తన శిష్యులతో మాట్లాడుచున్నాడు (మత్తయి 5:1-2) ఇంతకు ముందు దేవుని వాఖ్యాన్ని ప్రజలకు సునగోగులోని శాస్త్రులు మరియు పరిసయ్యులు చదివి వినిపించేవారు. వారు అక్కడ దేవుని వాక్యములో “కంటికి కన్ను మరియు పంటికి పన్ను” అనుమాటను వినియున్నారు. అయితే ఈ మాటయొక్క సందర్భాన్ని వదిలి వేసి, శాస్త్రులు మరియు పరిసయ్యులు ఈ మాటలను వక్రీకరించి యున్నారు. ప్రజలు ఎల్లప్పుడు తమవ్యక్తిగత పగతీర్చుకొనుటకు ఆజ్ఞ ఒక అవసరంగా భావించబడటం దేవుని ఉద్దేశ్యం కాదు. వాస్తవంగా పగతీర్చుకొనుట నావంతు అని (ద్వితీ 32:35) తో చెబుతున్నాడు, మరియు తన ప్రజలు తమ శత్రువులకు మంచిచేయాలని (నిర్గ 23:4-5)లో చెబుతున్నాడు. కాని శాస్త్రులు, పరిసయ్యులు ఈ ఆజ్ఞలను మరచిపోయి తమ సొంత పగను తీర్చుకొనుటకు “కంటికి కన్ను” అనే దేవుని ఆజ్ఞకు అనుకూలముగా తమ స్వంత భావాన్ని చేరుస్తున్నారు.[35] వారు సందర్భాన్ని వదిలిపెట్టేశారు.

“కంటికి కన్ను పంటికి పన్ను” అను ఈ దేవుని ఆజ్ఞ ఇశ్రాయేలీయులకు న్యాయస్థానాలలో న్యాయము తీర్చుటకొరకు  ఈ ఆజ్ఞలు వ్రాయబడ్డాయి (నిర్గమ 21:22-24, ద్వితీ 19:15-21). న్యాయస్థానము ఏర్పాటు చేయటంలో వ్యక్తిగత పగతీర్చుకోవటంపట్ల దేవుడు తిరస్కరిస్తున్నట్లు తెలియజేస్తున్నది. నేరము చేసిన మరియు పక్షపాతబుద్ధిగల వ్యక్తులకంటే న్యాయాధిపతి సాక్ష్యాలను పరిశీలించి తగిన న్యాయము చేకూర్చగలడు. నేరాలు తగిన శిక్షను ఈ న్యాయాస్థానాలు, న్యాయాధిపతులు ఇవ్వాలని దేవుడు ఆశిస్తున్నాడు. అనగా “కంటికి కన్ను పంటికి పన్ను” లాగా అన్నమాట.

ఈ విధంగా ఉన్నచో మొదట మనకు వివాదస్పదముగా కనిపించే విషయాన్ని అందరూ అమోదించేలా చేయగలము. తమ జీవితకాలమంతా తప్పుడు సువార్తను వింటూ వస్తున్న ప్రజలకు, మోషే ధర్మశాస్త్రములో తెలపబడిన వ్యక్తిగత పగ గురించి దేవుని చిత్తమును తెలుసుకొనులాగున వారికి సహాయపడుతున్నాడు. కాని దురదృష్టవశాత్తు పరిసయ్యులు దాని అర్థం మార్చివేస్తున్నారు. యేసుప్రభువు తాను మోషేకు ఇచ్చిన ధర్మశాస్త్రమునకు వ్యతిరేకము కాదు. కాని అందులోని అసలైన అర్థాన్ని వారికి బయలు పరచుచున్నాడు.

కోర్టు కేసుకు నడిపించగలిగేంత ప్రాముఖ్యమైన వివాదముల విషయంలో మననుంచి యేసుప్రభువు ఏమి ఆశిస్తున్నాడో దానిని మనం సరిగ్గా అర్థంచేసుకునేందుకు ఈ ఉదాహరణ మనకు సహాయపడుతుంది. తోటి ఇశ్రాయేలీయులు చేయు కీడును చూసిచూడనట్లుగా ఉండాలని

[35] యేసు తన ప్రసంగంలో చెప్పిన సంగతి గుర్తించాలి ఏమనగా ఆయన ప్రేక్షకులకు ఉన్న పరిశుద్ధత శాస్త్రులు మరియు పరిసయ్యులు కంటే ఎక్కువ ఉండకపోతే వారు పరలోకానికి వెళ్లరు (మత్తయి 5:20 చూడుము). యేసు అప్పుడు శాస్త్రులు మరియు పరిసయ్యులు ఎన్నిరకాలుగా తప్పిపోతున్నారో అని చెప్పాడు.

దేవుడు ఉద్దేశించలేదు. అలా అయినచో న్యాయస్థానాలను ఆయన స్థాపించి ఉండేవాడు కానేకాడు. అదేవిధంగా క్రైస్తవులు కూడా తమతోటి సహోదరులు (లేదా అన్యులు) తలపెట్టే కీడును చూసి చూడనట్లుగా ఉండాలని దేవుడు భావించటంలేదు. సమాధానం కుదరని క్రైస్తవులు తమ తోటి విశ్వాసుల మధ్యవర్తి సహాయం తీసుకోవచ్చని క్రొత్తనిబంధన బోధిస్తున్నది (1కొరింథీ 6:1-6). ముఖ్యమైన నేరములకు క్రైస్తవుడు ఒక అన్యుని వివాదము గురించి కోర్టుకు తీసుకొని వెళ్ళుటలో తప్పులేదు. ముఖ్యమైనది అంటే నీ కన్ను, పన్ను తొలగినప్పుడు లేదా చిన్న చిన్న విషయాలకు దావా వేయడం లేదా మరొక మైలు రమ్మని బలవంతం చేయడం లాంటిది. దేవుడు మనము ఆయనను పోలి జీవించాలని కోరుచున్నాడు. ఆలోచనలేని పాపులమీద మరి దుష్టుల మీద ఎనలేని దయను చూపించాలని ఆయన కోరుచున్నాడు.

ఈ మాటలతో పాటు కొంతమంది విశ్వాసులు తమ దగ్గర నుంచి దొంగిలించు వారు పట్టుకొనబడినప్పుడు వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకొనడానికి తిరస్కరించుట ద్వార యేసుప్రభువుకు విధేయులగుచున్నామనుకుంటారు. వారు "మరొక చెంపను చూపిస్తున్నా మనుకుంటారు" కాని నిజానికి అలాచేయట వలన దొంగ మళ్ళీ దొంగతనం చేయటానికి ఆస్కారముంటుంది మరియు నేరానికి ఎటువంటి ఫలితం అనుభవించనవసరం లేదన్న భావమును ప్రోత్సహిస్తున్నట్లు అవుతుంది. అలాంటివారు అందరిపట్ల ప్రేమతో ప్రవర్తించుట లేదు, ఎందుకంటే అదే దొంగ చేత వాళ్ళందరి వస్తువులు కూడా దొంగలించబడతాయి కనుక! దొంగలు శిక్షను అనుభవించి తద్వార మార్పు చెందాలని దేవుడు కోరుచున్నాడు. కాని ఎవరైన నీ పట్ల చిన్న తప్పుచేసినప్పుడు అనగా నీ చెంప మీద కొట్టినప్పుడు అలాంటి చిన్న చిన్న విషయాలకు కోర్టువరకు తీసుకువెళ్లకూడదు మరియు లేదా తిరిగి వారిని కొట్టక వారిని క్షమించి, ప్రేమించాలి.

## క్రొత్త(నిబంధన) వెలుగులో పాత (నిబంధన) భావాన్ని వివరించాలి

కొత్తనిబంధన మనం పాతనిబంధన వెలుగులో వ్యాఖ్యానించటమే కాదు గాని, పాత నిబంధన లేఖనాన్ని కూడ క్రొత్త నిబంధన వెలుగులో మనం వ్యాఖ్యానించాలి. ఉదాహరణకు మోషే యొక్క ఆహారనియమాలను గూర్చిన ఆజ్ఞలను చదివి కొంతమంది క్రైస్తవులు ఆ ఆజ్ఞల ప్రకారం ఆహార అలవాట్లలో నియమాలను పాటించాలని చెబుతుంటారు. వారు క్రొత్త నిబంధనలో రెండు వాక్యభాగాలు చదివి ఇక క్రొత్తనిబంధన క్రింద ఉన్నవారికి మోషే వ్రాసిన ఆహారనియమాలు వర్తించవని చెబుతుంటారు.

"యేసు వారితో ఇట్లనెను-మీరును ఇంత అవివేకులై యున్నారా? వెలుపలినుండి మనుష్యుని లోపలికి పోవునదేదియు వాని అపవిత్రునిగా చేయజాలదని మీరు గ్రహింపకున్నారా? అది వాని హృదయములో ప్రవేశింపక కడుపులోనే ప్రవేశించి బహిర్భూమిలో విడువబడును" (మార్కు 7:18-19).

"అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణ వలన మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ

తేటగా చెప్పుచున్నాడు. ఆ అబద్ధికులు, వాత వేయబడిన మనస్సాక్షిగలవారై, వివాహము నిషేధించుచు, సత్యవిషయమై అనుభవజ్ఞానముగల విశ్వాసులు కృతజ్ఞతాస్తుతులు చెల్లించి పుచ్చుకొనునిమిత్తము దేవుడు సృజించిన ఆహారవస్తువులను కొన్నిటిని తినుట మానవలెనని చెప్పుచుందురు. దేవుడు సృజించిన ప్రతి వస్తువును మంచిది. కృతజ్ఞాతాస్తుతులు చెల్లించి పుచ్చుకొనినయెడల ఏదియు నిషేధింపతగినది కాదు. ఏలయనగా అది దేవుని వాక్యము వలనను ప్రార్థనవలనను పవిత్రపరచబడుచున్నది.'' (1 తిమోతి 4:1-5).

క్రొత్తనిబంధన ప్రకారం మనం మోషే ధర్మశాస్త్రానికి బద్దులము కాదు కాని క్రీస్తు ఆజ్ఞలకు లోబడవలసియున్నది (1 కొరింథీ9:20-21). యేసుప్రభువు నీతి సంబంధమైన మోషే ఆజ్ఞలను అంగీకరించినప్పటికీ (అవి క్రీస్తు ఆజ్ఞలలో కూర్చబడినవి) ఆయన గాని అపొస్తలులుగాని మోషే ఇచ్చిన ఆహారనియమావళినే పాటించాలని ఎక్కడా బోధించలేదు.

ప్రారంభ క్రైస్తవులు, మార్పుచెందిన యూదులు అందరూ వారియొక్క ఆచారమునుబట్టి వారి పాత ఆహారనియమావళినే పాటించటం కొనసాగించారు (అకా 10: 9-14). మరియు అన్యులు యేసుప్రభువును నమ్మటం ప్రారంభించాక క్రైస్తవులుగా మారిన యూదులు వారిని మోషే ఆహారనియమాలను పాటించమని అడిగారు. వారి ఇరుగుపొరుగు యూదులు బాధపడతారని చెప్పి ఆవిధంగా చేయనున్నారు (అకా 15:1-21). కాబట్టి క్రైస్తవులు మోషే ఇచ్చిన ఆహార నియమావళిని పాటించటం ద్వారనే రక్షింపబడుతాం అని నమ్మనంతవరకు ఆ నియమావళిని పాటించుటలో తప్పేమి లేదు అని భావించేవారు.

ఆది క్రైస్తవులు విగ్రహాలకు అర్పించబడిన మాంసమును తినుట తప్పని చెప్పడం ప్రారంభించారు. తినవచ్చు అనిభావించే విశ్వాసులకు పౌలు (తనవలె) ''విశ్వాసంలో బలహీనులైన వారి'' కొరకు ప్రేమతో నడుచుకోవాలని హెచ్చరించాడు (రోమా 14:1), వారి మనస్సాక్షికి భంగం వాటిల్లేలా చేయకూడదు. దేవుని ఎదుట ఒప్పుదలను చేసుకున్నదానిని బట్టి ఒకవ్యక్తి అలాంటి ఆహారం తినడం మానివేస్తే ( అటువంటి ఒప్పుదలలో ఏ కారణం లేనప్పటికీ) అతని భక్తిని బట్టి అతనిని ప్రసంసించాలి అంతేకాని అతను అపార్థం చేసుకున్నందుకు ప్రసంసించకూడదు. అదేవిధంగా వ్యక్తిగత ఒప్పందంబట్టి కొందరు కొన్నిరకాల ఆహారపదార్థములను తినటం మానివేస్తారు. వారు వాటిని తినేవారిని తీర్పు తీర్చకూడదు. ఇరువురు ఒకరిపట్ల ఒకరు ప్రేమతో నడుచుకోవాలి. అప్పుడు దేవుడు వారిని మెచ్చుకుంటాడు (రోమా 14:1-23).

ఏది ఏమైనప్పటికి బైబిలులో ప్రత్యక్షత కొనసాగుతూ ఉన్నది కాబట్టి, మనం పాత ప్రత్యక్షతను (పాతనిబంధనను) క్రొత్త ప్రత్యక్షత (క్రొత్తనిబంధన) వెలుగులో వ్యాఖ్యానించాలి. దేవుడిచ్చిన ప్రత్యక్షతలు ఏదియు కూడా వ్యతిరేకములైనవి కాదు, అవి ఎప్పుడూ మెచ్చుకోదగ్గవి.

## సాంస్కృతిక మరియు చారిత్రక సందర్భం

అవకాశం ఉన్నప్పుడల్లా మనము చదువుతున్న వాఖ్యభాగము యొక్క సాంస్కృతిక

మరియు చారిత్రక సందర్భాలను మనం గమనించాలి. బైబిలుయొక్క భౌగోళిక, చారిత్రక సంస్కృతిక విధులను తెలుసుకొనుటనుబట్టి మనం కోల్పోకుండా లోతైన జ్ఞానం పొందుతాము. అయితే దీనిని తెలుసుకొనుటకు బైబిలుతో పాటు మరికొన్ని పుస్తకాలుకూడ అవసరమే. ఈవిషయంలో మంచి బైబిలు పఠనం సహాయకారిగా ఉంటుంది.

సాంస్కృతిక మరియు చారిత్రక సమాచారం మనం బైబిలు చదువుతున్నప్పుడు కలిగే సందేహాలను గందరగోళమును ఎలా తొలగిస్తాయో అన్నదానిగురించి కొన్ని ఉదాహరణములను చూద్దాం.

1. కొన్నిసార్లు మనం కొంతమంది ఇంటిపైకి ఎక్కుట (అకా 10:9) లేదా పైకప్పును తొలగించుట (మార్కు 2:4) అనే విషయాలను మనం లేఖనాలలో చదువుతాము. బైబిలు కాలములోని ఇశ్రాయేలీయుల గృహములకు సామాన్యంగా ఇంటి పైకప్పు సమాంతరంగా ఉండేది చాలా ఇళ్లకు మెట్లు బయట భాగంలో పైకప్పువరకు ఉండేవి అని తెలుసుకోవటంలో ఈ సమాచారం సహాయపడుతుంది. ఈ విషయం తెలియక పోతే ఆ వ్యక్తులు ఇంటి పైకప్పు మీద పొగగొట్టము పట్టుకొని వేలాడుతూ నిలబడ్డారేమోనని అనుకుంటాము.

2. మార్కు 11:12-14 లో మనం ఒక అంజూరపు చెట్టు, కాయలు లేనందున "అది కాయలు కాసే కాలం కాకపోయిననూ" యేసు దానిని శపించాడని చదువుతాము. అయితే సాధారణంగా అది సీజన్ కాకపోయిననూ ఈ అంజూరపు చెట్టు కొన్ని కాయలు కలిగివుండేవి అని తెలుసుకొనుటలో ఈ సమాచారం మనకు ఉపయోగపడుతుంది. కాబట్టి యేసు ప్రభువు చేసినది అకారణమైనది కానేకాదు.

3. లూకా 7:37-48లో ఒక పరిసయ్యుని ఇంటిలో యేసు ప్రభువు భోజనం చేస్తున్నప్పుడు ఒక స్త్రీ ఆ ఇంటిలోనికి ప్రవేశించటం చదువుతాం. ఆమె యేసు వెనుక నిలుచుని విలపిస్తూ తన కన్నీటితో ఆయన పాదాలు తడుపుతూ , తన తల వెంట్రుకలతో ఆ పాదాలను తుడుస్తూ వాటిని ముద్దుపెట్టుకుంటూ అత్తరుతో అభిషేకం చేసినట్లుగా లేఖనము చెబుతున్నది. భోజనపుబల్ల దగ్గర యేసుప్రభువు కూర్చొనియుండగా అది ఎలా సాధ్యమయ్యింది, ఆమె బల్ల క్రిందికి ప్రాకుతూ వెళ్లిందా? తక్కిన వారు అందరూ ఆ భోజనపు బల్ల చుట్టూ కూర్చొనివుండగా ఆమె వారి కాళ్ల మధ్యనుంచి యేసు పాదాలచెంతకు ఎలా చేరుకోగలిగింది?

దీనికి జవాబు లూకా 7:37లో ఉంటుంది. ఆ రోజుల్లోని పద్దతుల ప్రకారం ఎత్తు తక్కువగా ఉన్న భోజనపు బల్ల చుట్టూ నేలమీద ఒక ప్రక్క ఆనుకొని కూర్చుని తినేవారు. యేసు ఈ భంగిమలో ఉండగా ఆమె ఆయనను పూజించింది.

ప్రభురాత్రి భోజన సమయంలో యోహాను ఒక ప్రశ్న అడుగుటకు ఆయన రొమ్మున ఏవిధంగా ఆనుకోగలిగాడు అన్నది అర్థంచేసుకొనుటకు ఇది మనకు దోహదపడుతుంది. యోహాను ఒక ప్రక్క వంగి తన వీపును యేసుకు చూపిస్తూ తన ప్రశ్నను అడుగుటకు ఆయన రొమ్మున ఆనుకొనెను (యోహాను 13: 23-25). ప్రభురాత్రి భోజన సన్నివేశాన్ని చిత్రీకరించటంలో ప్రఖ్యాతిగాంచిన డా విన్సి (Da Vinci) తన చిత్రములో యేసు భోజనపుబల్ల దగ్గర కూర్చొని

యుండగా ఆయనకు ఇరువైపుల ఆరేసి మంది శిష్యులు కూర్చొనివుండటం చూపిస్తున్నాడు, ఆ చిత్రంబట్టి చూస్తే ఆయనకు బైబిలుయందు అవగాహనలోపం ఉన్నట్లుగా తెలుస్తోంది. అతను చారిత్రక సమాచారం తెలుసుకోవటం అవసరం!

## వస్త్రములను గురించిన ఒక సాధారణ ప్రశ్న

ప్రపంచ వ్యాప్తంగా పాస్టరులు నన్ను అడిగే ఒక ప్రశ్న: "క్రైస్తవ స్త్రీ ప్యాంట్లు ధరించుట అంగీకారయోగ్యమేనా? బైబిలులో పురుషుల వస్త్రాలను స్త్రీ ధరించుట నిషేదించబడినది కదా?"

ఇది చాలా మంచి ప్రశ్న. వ్యాఖ్యాన నియమాలు ఆపాదించి సాంస్కృతిక సందర్భాన్ని ఉపయోగించుట ద్వారా దీనికి జవాబు చెప్పవచ్చును.

మొదటిగా స్త్రీ పురుషుని వస్త్రాలు, అదేవిధంగా పురుషుడు స్త్రీ వస్త్రాలు ధరించుట నిషిద్ధమను బైబిలు లేఖనాన్ని మనం పరీక్షిద్దాం.

"స్త్రీ పురుషవేషము వేసికొనకూడదు; పురుషుడు స్త్రీ వేషమును ధరింపకూడదు; అలాగు చేయువారందరు నీ దేవుడైన యెహోవాకు హేయులు" (ద్వితీ 22:5).

"ఈ ఆజ్ఞ ఇచ్చుటలో మరియు వారిని ప్యాంట్లు వేసుకోవటం నిషేధించుటలో దేవుని ఉద్దేశ్యము ఏమైఉన్నదని" మనం ప్రశ్నించాలి?

ఆయన ఉద్దేశ్యము అది అయి ఉండదు. దేవుడు ఈ మాటలు చెప్పినప్పుడు ఇశ్రాయేలు దేశంలో ఏపురుషుడుకూడ ప్యాంటులు ధరించి యుండలేదు. ఈ ప్యాంట్లు పురుషవస్త్రాల పరగణలోకి రాలేదు. బైబిలు కాలంలో పురుషులు ధరించిన వస్త్రాలు ఈ కాలంలో ఒక మాదిరిగా స్త్రీలు ధరించే వస్త్రాలులాగా వుండేవి. దేవుని ఉద్దేశ్యాన్ని అర్థంచేసుకోవటానికి కొంతవరకు చారిత్రక మరియు సాంస్కృతిక సమాచారం సహాయపడుతుంది.

అయితే దేవుని ఉద్దేశ్యం ఏమైయున్నది?

స్త్రీ పురుషులు ఒకరి దుస్తులు ఒకరు ధరించటం నిషేధమని మనం ఇదివరకు చదివాం. ఇది చాలా తీవ్రంగా కన్పిస్తుంది. ఒక పురుషుడు స్త్రీ యొక్క పైవస్త్రాన్ని తీసుకొని మూడు క్షణములు తన తల మీద పెట్టుకుంటే దేవునియందు అతడు నిషేధించబడిన వాడవుతాడా? ఇందులో చాలా సందేహం కలుగుతున్నది.

ఇక్కడ దేవుడు వ్యతిరేకించేది ఏమిటంటే మనుష్యులు ఉద్దేశ్యపూర్వకంగా వస్త్రాలు ధరించి పురుషుడు స్త్రీగాను, స్త్రీ పురుషుడుగాను కన్పించాలని చేసే ప్రయత్నం. అలా చేయాలని ఎవరైన ఎందుకు అనుకుంటారు? ఒక స్త్రీ మరొక స్త్రీని ఆకర్షించుకోవటానికి పురుష దుస్తులు ధరించడం లేక ఒక పురుషుడు మరొక పురుషుడిని ఆకర్షించటానికి స్త్రీ దుస్తులు ధరించడము వలన శృంగారము పెడద్రోవ పడుతున్నది. దీనినే ఆంగ్ల భాషలో "ట్రాన్స్‌వెస్టిటిసమ్" అంటారు. ఇది దేవుని దృష్టిలో ఎంత నిషేదించబడినదో మనం అర్థంచేసుకోవచ్చు.

ఆమె నపుంసకురాలు ఉద్దేశ్యంకొరకు అయితే ద్వితీ 22:5ను ఆధారం చేసుకొని

స్త్రీ పురుషుల యొక్క ప్యాంటు వేసుకొనుట తప్పని, మనం నిర్ధారణకు రావచ్చు. ఆమె స్త్రీగా కనిపించినంత వరకు ప్యాంటు వేసుకొనుటద్వార ఆమె పాపము చేయుటలేదు.

స్త్రీ సరిగా వస్త్రాధారణ చేసుకోవాలని లేఖనాలు బోధిస్తున్నాయి (1తిమోతి 2:9). కాబట్టి శరీరానికి అతుక్కుపోయినట్లుగా ఉండే ప్యాంట్లు మరియు శరీరావయువాలు కన్పించేట్టుగా ఉండే వస్త్రాలు ధరించరాదు. ఎందుకంటే అలాంటి వాటిపట్ల పురుషులకు కామకోర్కెలకు దారి తీయవచ్చు. పాశ్చాత్య దేశాలలో స్త్రీలు బహిరంగంగా ధరించుచున్న వస్త్రాలు సరైన తీరులో ఉండవు. అలాంటి వస్త్రాలు అభివృద్ధిచెందుతున్న దేశాలలో వ్యభిచారిణులు మాత్రమే ధరిస్తారు. ఏ క్రైస్తవ స్త్రీ అయిన బహిరంగంగా సెక్సీగా కనబడుటకొరకై వస్త్రాలు ధరించరాదు.

## మరికొన్ని ఆలోచనలు

చైనాలో ఉన్న పాస్టరులు ఎప్పుడూ స్త్రీ ప్యాంటు ధరించే విషయముగూర్చి నన్ను అడగలేదు. ఇది నాకు కొంచెం ఆశక్తికరంగా అనిపించింది. ఎందుకంటే చాలాకాలం నుంచి చైనా స్త్రీలు ప్యాంట్లు ధరిస్తూ వస్తున్నారు. అయితే స్త్రీలు ప్యాంట్లు ధరించని దేశాలలోని పాస్టరులు మాత్రమే నన్ను ఆ ప్రశ్న ఎక్కువగా అడుగుతూవుండేవారు. దీనిని బట్టి వారి వ్యక్తిగత సంస్కృతి వాళ్ళను ప్రభావితం చేస్తుందని మనం చెప్పవచ్చు.

మయన్మారులోని స్త్రీ పరిచారకులు కూడ అలాంటి ప్రశ్న ఎప్పుడు అడగలేదు. అందునుబట్టి కూడ నాకు ఈ విషయం ఆశక్తికరంగా ఉంటుంది. మనం స్కర్ట్ అని పిలిచే వస్త్రాన్ని అక్కడి పురుషులు ధరిస్తూ ఉంటారు. దానినే లుంగీ అనికూడ పిలుస్తారు. కాబట్టి దేశాలు దేశాలమధ్య వారి సాంప్రదాయం ప్రకారం, వస్త్రాధారణ మారుతూ ఉంటుంది. కాబట్టి ఈ సాంప్రదాయబద్ధమైన ఆచారాలను మనం బైబిలు మీద రుద్దకూడదని నేర్చుకోవాలి.

చివరిగా ద్వితీ 22:5 ప్రకారం చాలామంది పురుషులు, స్త్రీలు ప్యాంట్లు ధరించకూడదని భావించేవారు. లేవి 19:27లో ఉన్న విషయాన్ని తమకు ఎందుకు వర్తింప చేసుకోరో అని నేను ఆశ్చర్యపోతుంటాను.

"మీ నుదుటి వెండ్రుకలను గుండ్రముగా కత్తిరింపకూడదు, నీ గడ్డపు ప్రక్కలను గొరగకూడదు" (లేవీ 19:27).

లేవీ 19:27 కు వ్యతిరేకంగా ఎలా పురుషులు, దేవుడు ఇచ్చిన తమ స్వంత గడ్డాలు, స్త్రీలకు పురుషులకు మధ్య భేదాన్ని తెలిపే గడ్డాలు, క్షౌరము చేసుకుంటున్నారు? ఇది కొంతవరకు వేషధారణలాగా కనిపిస్తున్నది.

లేవి 19:27లోని దేవుని ఉద్దేశ్యం అర్థంచేసుకోవటానికి ఒక చారిత్రత్మక సమాచారం మనకు సహాయంచేస్తుంది. ఈ గడ్డాలు క్షౌరం చేసుకోవటం అనేది అన్యుల యొక్క విగ్రహారాధన సంబంధమైన ఆచారం, అయితే వేవుడు అన్య విగ్రహాలకు సమర్పింపడబడినట్లుగా తన ప్రజలు  కనిపించకూడదని ఆయన ఉద్దేశ్యమై యున్నది.

## ఎవరు మాట్లాడు చున్నారు?

లేఖన భాగాలలోని వాక్యాన్ని ఎవరు మాట్లాడుచున్నారన్న విషయాన్ని మనం

ఎప్పుడూ గుర్తిస్తూ ఉండాలి. ఆ సందర్భానుసారమైన సమాచారం ఆ వాక్యాన్ని సరిగా అర్థం చేసుకొనుటకు సహాయపడుతుంది. బైబిలులో ఉన్నదంతా బైబిలులో ఉండుటకు ప్రేరేపించబడినది, అయినప్పటికీ బైబిలులో ఉన్నదంతా ప్రేరేపించబడిన దేవుని వాక్యము కాదు. నా భావము ఏమిటి?

లేఖనములలోని అనేక వాక్యభాగాలలో మనుష్యుల యొక్క ప్రేరేపించబడని మాటలు నమోదు చేయబడ్డాయి. కాబట్టి బైబిలులో మనుష్యులు మాట్లాడినదంతా దేవుని చేత ప్రేరేపించబడినదని మనము భావవించకూడదు.

ఉదాహరణకు, కొంతమంది యోబు మరియు అతని స్నేహితుల మాటలు దేవుని చేత ప్రేరేపించబడినవైనట్లు వాటిని వాడుతూ ఉంటారు. ఇలా చేయుట పొరపాటు అనుటకు రెండు కారణాలు ఉన్నాయి. యోబు మరియు అతని స్నేహితులు 34వ అధ్యాయమంతా వాగ్వివాదాలు చేసుకున్నారు. వారు అంగీకారానికి రాలేదు. సహజంగా వారు మాట్లాడినదంతా దేవుని ప్రేరేపణనను బట్టి కానే కాదు. ఎందుకంటే దేవుడు తనకు వ్యతిరేకంగా తాను ఏదీ చెప్పడు.

రెండవది యోబు గ్రంథం ముగింపులో దేవుడు స్వయంగా మాట్లాడి, యోబును అతని స్నేహితులను వాళ్ళు చెప్పిన మాటలు సరికాదని గద్దిస్తాడు (యోబు 38-42).

క్రొత్తనిబంధన చదువుచున్నప్పుడు కూడా మనం ఇదే జాగ్రత్తను తీసుకొనవలెను. చాలా విషయాలలో పౌలు తను వ్రాసిన విషయాలు తన స్వంత ఉద్దేశ్యాలని స్పష్టంగా తెలియజేసాడు (1కొరింథీ 7:12, 25-26, 40).

## ఎవరికి చెప్పబడింది?

మీరు చదువుతున్న లేఖన భాగంలో ఎవరు మాట్లాడుతున్నారో అడగడం మాత్రమే కాదుగాని ఎవరితో చెప్పబడుతున్నది అన్న విషయాన్ని కూడా మనము గుర్తించాలి. అలా చేయకపోతే

మనకు వర్తించని విషయాన్ని అది మనకొరకే చెప్పబడింది అని తప్పుగా అర్థం చేసుకొనే అవకాశముంది. లేదా మనకు సంబంధించిన విషయాన్ని మనకు సంబంధం లేనివిగా అపార్థం చేసుకొనే అవకాశముంది.

ఉదాహరణకు కొందరు 37వ కీర్తనలో ఉన్న వాగ్దానము తమకు చెందినట్లుగా చెబుతూవుంటారు:

ఆయన నీ హృదయవాంఛలను తీర్చును (కీర్తన 37:4).

కాని ఈ వాక్యాన్ని చదివిన మరియు ఈ వాక్యాన్ని యెరిగిన ప్రతి ఒక్కరికి ఇది చెందుతుందా? లేదు, ఆ సందర్భాన్ని మనం చదివితే అయిదు షరతులు పాటించే కొందరికి మాత్రమే అది వర్తిస్తుంది:

యెహోవాయందు నమ్మికయుంచి మేలుచేయుము దేశమందు
నివసించి సత్యము ననుసరించుము యెహోవానుబట్టి సంతోషించుము

ఆయన నీ హృదయవాంఛలను తీర్చును (కీర్తన 37:3-4).

కనుక ఎవరికి వాక్యం చెప్పబడిందో అన్న విషయాన్ని గమనించుట ఎంత ప్రాముఖ్యమో దీనిని బట్టి అర్థమవుతుంది.

ఇక్కడ మరో ఉదాహరణ మనం చూడవచ్చు:

> పేతురు ఇదిగో-మేము సమస్తమును విడిచిపెట్టి నిన్ను వెంబడించితిమని ఆయనతో చెప్పసాగెను. అందుకు యేసు ఇట్లనెను- నా నిమిత్తమును సువార్త నిమిత్తమును ఇంటినైనను అన్నదమ్ములనైనను అక్కచెల్లెండ్రనైనను తల్లిదండ్రులనైనను పిల్లలనైనను భూములనైనను విడిచినవాడు ఇప్పుడు ఇహమందు హింసలతోపాటు నూరంతలుగా ఇండ్లను అన్నదమ్ములను అక్క చెల్లెండ్రను తల్లులను పిల్లలను భూములను, రాబోవు లోకమందు నిత్యజీవమును పొందునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను (మార్కు 10:28-30).

ఒక సువార్తికుడికి ఆర్థిక సహాయం చేసినచో ఆ ఇచ్చిన దానికి "వందరెట్లు" తిరిగి వస్తుంది అనే నానుడి ప్రజల్లో బాగా పాతుకుపోయింది. కాని ఈ వాగ్దానం అటువంటి ప్రజలకు వర్తిస్తుందా? లేదు పేతురు చెప్పినట్లుగా ఈ వాగ్దానం వాస్తవంగా సువార్త నిమిత్తం తమ ఇల్లు, పొలం, ఆస్తి వదులుకున్న వారికి వర్తిస్తుంది. ఈ పేతురు తాను మరియు ఇతర శిష్యులు ఎటువంటి బహుమానం పొందుతాము అని యేసును అడిగాడు.

ఆశక్తికరమైన విషయం ఏమిటంటే, మనం ఇచ్చినదానికి వంద రెట్లు తిరిగి వస్తుంది అని ఎప్పుడూ చెప్పేవారు, అ సమయంలో కేవలం ఇళ్ళు, పొలం అలాంటి వాటి మీదే దృష్టివుంచుతారు కాని దాంతోపాటు వాగ్దానం చేయబడిన పిల్లలు శ్రమల గురించిన వూసే ఎత్తరు! ఒకడు తన ఇల్లు వదులుకుంటే తిరిగి వంద ఇల్లు సొంతం చేసుకుంటాడని యేసు వాగ్దానము చేయలేదు. అతడు తన ఇంటిని కుటుంబాన్ని వదులుకున్నచో, తన ఆత్మీయ కుటంబ సభ్యులు  అతనికి ఆశ్రయమిస్తారని చెబుతున్నాడు. నిజమైన శిష్యులు తమ ఆస్తి పాస్తుల గురించి చింతించరు. ఎందుకంటే వారు తమకంటూ ఏమీ వుంచుకోరు. వారు కేవలం దేవునికి సంబంధించిన పనిని చేసే పరిచారకులు.

## చివరి ఉదాహరణ

యేసు యొక్క "కొండ మీది ప్రసంగం" అంటే ఏమిటో తెలుసుకోవాలంటే మనం దానిని మత్తయి 24-25లో చూడగలం. కొంతమంది అనుకుంటుంటారు ఆయన రక్షింపబడని వారి కొరకే ఆ మాటలు చెప్పాడు కావున అవి మనకు వర్తించవు అన్న తప్పుడు అభిప్రాయానికి వస్తారు. వారు అపనమ్మకస్తుడైన పనివాడి గురించిన ఉపమానం మరియు పది మంది కన్యకలను గూర్చిన ఉపమానాలు కేవలం అవిశ్వాసులను ఉద్దేశించి వ్రాయబడినవి అన్నట్లుగా చదువుతారు. కాని నేను ముందు చెప్పినట్లుగా రెండు ఉపమానాలు యేసు యొక్క సన్నిహిత శిష్యులను

ఉద్దేశించి చెప్పబడినవి (మత్తయి 24:3; మార్కు 13:3). కనుక, యేసు తిరిగి వచ్చినప్పుడు ఒకవేళ పేతురు, యాకోబు, యోహాను మరియు అంద్రెయ సిద్ధంగా ఉండరేమో అన్న ఉద్దేశ్యంతో వారు హెచ్చరింపబడినచో మనము కూడా ఆ విధంగానే హెచ్చరింపబడుతున్నాం. ఒలీవ కొండ మీద యేసు చేసిన ప్రసంగంలోని హెచ్చరికలు ప్రతి విశ్వాసికి చెందుతాయి, మరియు యేసు ఎవరిని ఉద్దేశించి చెప్పాడు అన్నది గ్రహించని వారికీ వర్తిస్తుంది.

**మూడవ నియమము: వాక్యాన్ని మనస్సుపెట్టి చదువు. నీవు చదువుతున్న వాక్య భాగములోని సందర్భానికి నీ సిద్ధాంతాలను జోడించకు. ఒకవేళ నీవు చదువుతున్న లేఖనభాగము నీ నమ్మకానికి విరుద్ధంగా ఉంటే ఆ లేఖన భాగములోని అర్థాన్ని మార్చటానికి ప్రయత్నించక నీ నమ్మకాలను మార్చుకోవటానికి ప్రయత్నించు.**

మనకు మనస్సులో కొన్ని భావాలు ముందుగానే నాటుకొని పోయివుంటాయి. వాటితోటే మనం బైబిలు చదవటం ప్రారంభిస్తాం. ఆ కారణం చేత బైబిలులోని విషయాలను ఉన్నది ఉన్నట్లుగా చదివి అర్థంచేసుకోవటానికి ఒక్కోసారి కష్టంగా ఉంటుంది. మన సిద్ధాంతాలను వాక్యానుసారంగా మార్చుకోవటానికి ప్రయత్నించక, మన నమ్మకాలను లేఖనముల మీద రుద్దుతుంటాము. కొన్నిసార్లు మన సిద్ధాంతాలకు అనుగుణంగా ఉండే లేఖనముల కోసం వెతుకుతూ మన నమ్మకాలకు వ్యతిరేకంగా ఉన్నవాటిని లెక్కచేయక వదిలివేస్తుంటాము. దీనినే "వాక్యాధారము" అని అందురు.

ఇక్కడ నేను ఒక ఉదాహరణను ఇస్తున్నాను, నేను ఈ మధ్య కాలంలో ఒక బోధకుడు తన సిద్ధాంతాన్ని లేఖనభాగములో ఇనుమడింప జేయటం చూసాను. ఆ బోధకుడు మొదట మత్తయి 11:28-29 చదివాడు, అది మనకందరికీ సుపరిచితమైన యేసు చేసిన వ్యాఖ్యానం:

> ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును. నేను సాత్వీకుడను దీనమనస్సు గలవాడను గనుక మీమీద నా కాడి ఎత్తికొని నాయొద్ద నేర్చుకొనుడి, అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరకును. ఏలయనగా నా కాడి సుళువుగాను నా భారము తేలికగాను ఉన్నవి (మత్తయి 11:28-29).

ఆ తరువాత ఆ బోధకుడు యేసు ***రెండు విధములైన*** విశ్రాంతులను ఇస్తున్నాడు అని చెప్పటం ఆరంభించాడు. మొదటి విశ్రాంతి 11:28లో చెప్పబడిన రక్షణ అనెడి విశ్రాంతి, మరియు రెండవది 11:29లో చెప్పబడిన శిష్యత్వము అనెడి విశ్రాంతి. మొదటి విశ్రాంతి యేసు నొద్దకు వచ్చుట వలన దొరుకును మరియు రెండవ విశ్రాంతి ఒక ప్రభువుగా ఆయనకు సమర్పించుకోవటం వలన లేదా ఆయన కాడి స్వీకరించటం వలన లభ్యమవుతుంది.

అయితే యేసు ఉద్దేశ్యము అదైయున్నదా? లేదు, ఆ బోధకుడు తన భావాలను

ఆ వాక్యములో జోడిస్తున్నాడు. యేసు తాను రెండు విధములైన విశ్రాంతులను ఇస్తున్నానని చెప్పలేదు. ఆయన ప్రయాసపడి భారము మోసికొనుచున్న వారికి మాత్రమే విశ్రాంతి ననుగ్రహిస్తున్నాడు. ఆయన  అనుగ్రహించే ఒకే ఒక విశ్రాంతిని పొందుకోవటానికి గల ఏకైక మార్గం ఆయన కాడిని స్వీకరించటం అనగా ఆయనకు సమర్పించుకోవటం. ఇదియే యేసు యొక్క ఉద్దేశ్యమైయున్నది.

ఆ బోధకుడు మరి అటువంటి వివరణ ఎందుకు చెప్పాడు? ఎందుకంటే అతను క్రైస్తవులలో విశ్వాసులు మరియు శిష్యులు అనెడి రెండు తరగతులు ఉన్నాయని భావిస్తున్నాడు మరి ఆ చదివిన లేఖన భాగములోని అర్థం అతని నమ్మకానికి విరుద్ధంగా ఉన్నది కనుక అతను ఆ లేఖనభాగాన్ని నిజాయితీగా ఉన్నది ఉన్నట్లు వివరించలేదు.

వాస్తవంగా మనం ఇంతకుముందు వచ్చిన ఇతర లేఖనభాగములను కూడా ఈ పుస్తకములో గమనించినందున యేసు చెప్పిన మాటలకు ఆ బోధకుడు ఇచ్చిన వివరణ ఏమాత్రం సరిపోలేదని గ్రహించాం. క్రొత్తనిబంధనలో ఎక్కడాకూడా క్రైస్తవులలో విశ్వాసులు మరియు శిష్యులు అనెడి రెండు తరగతులు ఉంటాయని వ్రాయబడలేదు. నిజమైన విశ్వాసులందరూ ఆయన శిష్యులే. ఆయన శిష్యులుగా ఉండని వారు విశ్వాసులు కారు. శిష్యరికం అనునది నిజమైన విశ్వాసము వలన కలిగెడి ఫలితం.

బైబిలును పరిపూర్ణమైన హృదయముతో ఉన్నది ఉన్నట్లుగా నిజాయితీతో చదవటానికి ప్రయత్నిద్దాం. మనం ఆ విధంగా చేసినచో ఆ ప్రయత్నం మనలను క్రీస్తు పట్ల అంకిత భావంతో వినయవిధేయతలు గల వారిగా చేస్తుంది.

